


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

గ్రేటర్ హైదరాబాద్

బుధవారం 19 నవంబర్ 2025 పేజీలు 13


# డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

## రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్రాన్ని మత్తు పదార్ధాలబారినుంచి పూర్తిగా బయటపడే రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రజా ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టిందని రాష్ట్ర దివ్యాంగులు,వయో వృద్ధులు,ట్రాన్స్‌జెండర్ సాధికారత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. డ్రగ్స్‌కు దూరంగా జీవిత లక్ష్యాలకు దగ్గరగా అనే సందేశాన్ని ప్రతి విద్యార్థి,యువకుడివద్దకు చేరేలా సమగ్రమైన అవగాహన కార్యక్రమాలు కొనసాగుతుంన్నాయన్నారు. మంగళవారం గాంధీ మెడికల్ కళాశాలలోని స్వామి వివేకానంద ఆడిటోరియంలో తెలంగాణ రాష్ట్ర దివ్యాంగులు వయో వృద్దులు,ట్రాన్స్‌టెండర్ వ్యక్తుల సాధికారత శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నషా ముక్త్ భారత్ అభియాన్ 5వ వార్షికోత్సవంలో భాగంగా రాష్ట్ర మంత్రి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చదువు,ఉద్యోగ అవకాశాలు,వ్యక్తిత్వ వికాసంలో నిలబెట్టడం ప్రభుత్వ ప్రధాన బాధ్యతగా ఉందని మంత్రి అన్నారు. మత్తు పదార్ధాలు పెరుగుతున్న దుష్ప్రభావాల నేపథ్యంలో ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు ప్రారంభించిందన్నారు. రాష్ట్రంలో డ్రగ్ సరఫరా మిగతా 2లో

# జలమండలికి మరో కీర్తి కిరీటం

- న్యూఢిల్లీలో రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డును అందుకున్న జలమండలి ఎండి అశోక్ రెడ్డి
- జలమండలి జల సంరక్షణకు కేంద్ర ప్రభుత్వ అవార్డు



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):నగరవాసులకు ఇబ్బందులు కలగకుండా విశేష కృషిచేస్తున్న జలమండలికి మరో అవార్డు లభించింది. జల సంరక్షణలో జలమండలి చేపడుతున్న కృషికి గాను ప్రకటించిన అవార్డును జలమండలి ఎండీ అశోక్ రెడ్డి మంగళవారం రోజున న్యూఢిల్లీలో భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా అందుకున్నారు.కేంద్ర ప్రభుత్వం కేంద్ర జల్ శక్తి మంత్రిత్వ శాఖ, జల వనరుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'టాప్ మునిసిపల్ కార్పొరేషన్' కేటగిరీలో అత్యుత్తమ ప్రదర్శన కనబరచినందుకు ఈఅవార్డ్ అందించారు.కేంద్ర జల్ శక్తి మంత్రిత్వ శాఖ, జల వనరుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన '10 టాప్ మున్సిపల్ కార్పొరేషన్' కేటగిరీలో అత్యుత్తమ ప్రదర్శన కనబరచినందుకు 'జల్ సంచయ్ జన భాగిదారి 1.0 అవార్డ్ అందించారు.జల మండలి నీటి భద్రతతో కూడిన భవిష్యత్తు కోసం నీటి సంరక్షణ మాత్రమే కాకుండా ప్రజల ప్రవర్తనలో సానుకూల మార్పు తీసుకురావడంలో కూడా కీలక పాత్ర పోషించినందుకు, %జీూజీదీ% పరిధిలో కమ్యూనిటీ ఆధారిత నీటి సంరక్షణ చర్యలను ప్రోత్సహించడం ద్వారా "వాటర్ పాజిటివ్ యాక్షన్"ను ప్రేరేపించడమే కాకుండా, నీటి పట్ల కోల్పోయిన గౌరవాన్ని తిరిగి కలిగించిందని మిగతా 2లో

# బీసీల వాగ్దానం ముఖ్యమా .. మూడు వేల కోట్లు ముఖ్యమా

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మనసు మార్చుకోవాలి
- స్థానిక ఎన్నికలకు మరో రెండు నెలలు ఆగాలి
- హైకోర్టులో కేసు గెలుస్తాం.. దేశానికి ఆదర్శంగా నిలుస్తాం
- 22 శాతం వద్దు, 42 శాతం కావాలి
- రిజర్వేషన్లపై సీలింగ్ రాజ్యాంగ విరుద్ధం
- మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ లతో తెలంగాణను పోల్చవద్దు
- 42 శాతం సాధించే వరకు వదిలిపెట్టం
- 21న అన్ని జిల్లాల్లో నిరసనలు
- బీసీ జాక్ చైర్మన్ ఆర్ కృష్ణయ్య ఆందోళన

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం మరో రెండు నెలలు ఓపిక పట్టాలని, బీసీలకు ఇచ్చిన వాగ్దానం ముఖ్యమా.. కేంద్రం ఇచ్చే రూ .3వేల కోట్లు ముఖ్యమా ముఖ్యమంత్రి తేల్చు కోవాలని బీసీ జాక్ చైర్మన్ ఆర్ కృష్ణయ్య ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి బాణాల అజయ్ అధ్యక్షతన జరిగిన మీడియా సమావేశానికి ఆర్ కృష్ణయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మహారాష్ట్ర , మధ్యప్రదేశ్ తీర్పులను సాకుగా చూపి.. 22 శాతం రిజర్వేషన్లతో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు పోవాలని ప్రయత్నిస్తే, అడ్డుకుంటామని ఆయన హెచ్చ రించారు. కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలని, కోర్టు తీర్పు వచ్చేవరకు ఆగాలని ఆయన విజ్ఞప్తి చేశారు. హై కోర్టు లో కేసు గెలిచే అవకాశం ఉందని తెలంగాణ తీర్పు దేశా నికి ఆదర్శంగా నిలవబోతుందని చెప్పారు. మిగతా 2లో



# ప్రజా అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడతాం

## ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



ఎల్బీనగర్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ప్రజా ఆవాసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్టు ఎల్బీనగర ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి తెలిపారు. మంగళవారం మన్సూరాబాద్ డివిజన్ ఆగమయ్య కాలనీలో జరుగుతున్న డ్రైన్ పనులను స్థానిక నాయకులు అధికారులచే కలిసి సుధీర్ రెడ్డి పరిశీలించారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ ఆగమయ్య కాలనీ కెఎల్‌ఎమ్ షాపింగ్ వెనుక నుండి చేపట్టే ట్రంక్ లైన్ పనులు మెయిన్ లైన్ కు లెవెల్స్ కుదరడం లేదని అధికారులు ఎమ్మెల్యే వివరించారు. పక్క వీధి నుంచి ట్రంక్ లైన్ నాల పనులను చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులు చేపట్టాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు.వీలైనంత త్వరగా ట్రంక్ లైన్ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు కనకయ్య,మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి,యువ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి,బాలరాజు గౌడ్,రవి,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# కూకట్‌పల్లిలో ప్రజలకు కళ్లకు గంతలు కట్టి యధేచ్ఛగా అక్రమ నిర్మాణాలు

- యధేచ్ఛగా గాలికి వదిలేసి స్థానిక నివాసాలు పేరిట అనుమతులతో వాణిజ్య భవనాలు
- అధికారులకు ఫిర్యాదులు చేసినా బుట్ట దాఖలవుతున్న వైనం



కూకట్‌పల్లి , మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని జోనల్ కార్యాలయం పరిధిలో (తాయిలాలు) తాంబూలాలిచ్చేశాం%ొ% తన్నుకు చావండి అన్నట్లుగా ఉన్నది కూకట్ పల్లి సర్కిల్ టౌన్ ప్లానింగ్ తీరు. భవన నిర్మాణాలకు, అనుమతులు ఇచ్చేసి.. ఆ తర్వాత నిబంధనల ప్రకారం నిర్మాణాలు చేస్తున్నారా? లేదా అన్న అంశాన్ని ఎప్పటి కప్పుడు పర్యవేక్షించాల్సిన అధికారులు.. అది తమ బాధ్యత కాదని అన్నట్లు వ్యవహరిస్తున్నారు. తాము ఇచ్చిన అనుమతుల ప్రకారం భవన నిర్మాణాలు చేపడుతున్నారా లేదా చూడవలసిన టౌన్ ప్లానింగ్ అధికారులు అటు వైపు కన్నెత్తి చూడడం లేదని పలువురు స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రధానంగా కూకట్ పల్లి సర్కిల్ హౌసింగ్ బోర్డు కాలనీ డివిజన్ వసంత నగర్ కాలనీలో అనుమతులకు పూర్తి విరుద్ధంగా బహుళ అంతస్తుల భవనం నిర్మించినా.. రెసిడెన్షియల్ భవనం పేరిట అనుమతి తీసుకుని పక్కా కమర్షియల్ భవనం నిర్మిస్తున్నారు..ఈ నేపథ్యంలో టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని, కళ్ల ముందే అక్రమ నిర్మాణాలు కనిపిస్తున్నా, అక్రమ కట్టడాలపై ఎవరైన ఫిర్యాదు చేసినా టౌన్ ప్లానింగ్ అధికారులు నిమ్మకు నీరెత్తిన చందంగా వ్యవహరిస్తుండటంపై స్థానికంగా పలు విమర్శలు వెల్లువెత్తున్నాయి.

**౦ యథేచ్ఛగా ఉల్లంఘనలు.. నివాసం ─పేరిట అనుమతి.. కానీ వాణిజ్య భవనాల ..** హౌసింగ్ బోర్డు కాలనీ డివిజన్లో వసంత నగర్ కాలనీ సర్దార్



పటేల్ నగర్ భగత్ నగర్ గోపాల్ రావు నగర్ ధర్మారెడ్డి కాలనీ ఫేస్ 5 6, 7, 9, కాలనీలో రెసిడెన్షియల్ అనుమతులు తీసుకొని కమర్షియల్ నిర్మాణాలు చేపడుతున్నారు. కమర్షియ నిర్మాణాలు చేపట్టడంతో నివాసితులు తమ నివాస ప్రాంతాలలో భద్రత, శాంతి మెరుగైన జీవనశైలిని కోరుకుంటారు. అయితే, గృహ ప్రాంతాలలో వాణిజ్య కార్యకలాపాలు కొన్నిసార్లు పర్యావరణానికి విఘాతం. సమాజానికి ఆందోళన కలిగిస్తాయి. నివాస ప్రాంతాలలో వాణిజ్య సంస్థల చట్టవిరుద్ధ కార్యకలాపాలు తరచుగా కాలుష్యం, ట్రాఫిక్, అధిక శబ్దం ఆక్రమణలకు దారితీస్తాయి. నివాస ప్రాంతా



లలో ఈ చట్టవిరుద్ధమైన వాణిజ్య కార్యకలాపాలు స్థానిక మౌలిక సదుపాయాలను కూడా దెబ్బతీస్తాయి.రెసిడెన్షియల్ అనుమతుల భవనాల్లో కమర్షియల్ వాటికి ఉపయోగించడం నిబంధనలకు విరుద్ధం. కాని, అధికారులు వ్యాపారులతో కుమ్మక్కై కాసులకు కక్కుర్తిపడి చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలున్నాయి. మరోవైపు కమర్షియల్ భవనాల అనుమతులు తీసుకుంటే ప్రభుత్వానికి భారీగా ఆదాయం కూడా వస్తుంది. కాని, అక్రమార్కులు ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండికొడుతున్నారు. అక్రమ నిర్మాణాలను అడ్డుకునేందుకు జోనల్ కమిషనర్ల ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ బృందాలు ఏర్పడ్డాయని, బస్తీలు, కాలనీల్లో పర్యటిస్తూ అలాంటి నిర్మాణాలు కనిపిస్తే జోనల్ కమిషనర్‌కు తెలియాల్సివు ఉన్నా ఆ తర్వాత వాటిపై చర్యలు తీసుకోవాలి. కానీ కొందరు న్యాక్ ఇంజినీర్లు నోటీసులు ఇచ్చి వసూళ్లకు పాల్పడుతున్నారు. ౦ ఫిర్యాదులు చేసినా వాటిని అధికారులే బుట్టదాఖలు చేస్తున్నారని ఆరోపణలు

## 42 శాతం రిజర్వేషన్ల సాధనకు గ్రామ స్థాయికి బిసి ఉద్యమం

### బిసి కుల సంఘాల జెఎసి సమావేశంలో కౌలె జగన్నాథం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః బిసిల న్యాయమైన 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు పోరాటం ఆపేది లేదని, రిజర్వేషన్ల సాధన కోసం ఉద్యమాన్ని గ్రామ స్థాయికి తీసుకువెళ్లాల్సిన అవసరం ఉందని అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, బిసి విశ్వకర్మ జెఎసి కన్వీనర్ కౌలె జగన్నాదం అన్నారు. బిసి కుల సంఘాల జెఎసి చైర్మన్ కుందారం గణేష్ చారి ఆధ్వర్యంలో నగరంలో జరిగిన మీడియా సమావేశంలో కౌలె జగన్నాదం పాల్గొని బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అందజేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ హామీని విస్మరించడం బాదాకరమన్నారు. రిజర్వేషన్లు కల్పించే వరకు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ఆలోచన మానుకోవాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయని పక్షంలో గ్రామ స్తాయిలో బిసి ఉద్యమం ఉధృతం అవుతుందన్నారు. ఈ సమావేశంలో అఖిల భారత విశ్వకర్మ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంకోజు లింగాచారి, రాష్ట్ర అధికార ప్రతినిధి పడాల సతీష్, అనంతోజు బ్రహ్మాచారి, బిసి సంఘం నాయకులు విక్రమ్‌గౌడ్, కొల్కచర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జలమండలికి మరో కీర్తి కిరీటం




**మొదటి పేజి తరువాయి :** ఈ సందర్బంగా మంత్రిత్వ శాఖ ప్రశంసించింది. ఈ అవార్డు భాగంగా నీటి సంరక్షణ కార్యక్రమాల కోసం రూ.2 కోట్ల నగదు ప్రోత్సాహక బహుమతిని అందిస్తారు.ఈ సందర్భంగా జలమండలి ఎండీ అశోక్ రెడ్డి మాట్లాడుతూ... జల సంరక్షణలో అవార్డు రావడం సంతోషంగా ఉందన్నారు. బోర్డు ఉద్యోగులు, అధికారులు, సిబ్బంది సమిష్టి కృషి వల్లే ఈ అవార్డు వచ్చిందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బోర్డు అధికారులపై నమ్మకం ఉంచి ప్రోత్సాహించడం.. హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతం అయినట్లు తెలిపారు. రోజురోజుకు హైదరాబాద్ మహానగరం అంతకంతకు అభివృద్ధి చెందు తోంది. దీంతో నగరంలో జీవిస్తున్న వారి సంఖ్య దాదాపు కోటిన్నర జనాభాను దాటింది. దీంతో ప్రజల అవసరాల కొరకు నీటివినియోగం మరింతగా పెరిగింది. జలమండలి వందల కిలో మీటర్ల నుంచి నీటిని తీసుకువచ్చి సరఫరా చేస్తుంది. అయినా భూగర్భ జలాన్ని ఇష్టానుసారంగా తోడేస్తున్నారు. ఎంతగా అంటే భూమిలోకి ఇంకుతున్న నీటికన్నా నగరవాసులు బోర్ల ద్వారా వినియోగిస్తున్న నీరే అధికం. దీంతో భూగర్భ జలాలు ఆడుగంటి పోతున్నాయి. లాతూర్‌లో ఎదురైన నీటి కష్టాల అనుభవ దృష్ట్యా అలాంటి పరిస్థితులు హైదరాబాద్‌లో రాకుండా ఉండేందుకు సరిగ్గా ఏడాది క్రితం అక్టోబర్ 2న సీఎం రేవంత్ రెడ్డి, హైదరాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ చేతులు మీదుగా ' ప్రతి ఇంటా ఇంకుడు గుంత%-%90 డేస్ స్పెషల్ డ్రైవ్' పేరిట కార్యాక్రమానికి ప్రారంభింప జేసి నిరంతరం యజ్ఞంగా కొనసాగిస్తూ వస్తున్నారు.



# బీసీల వాగ్దానం ముఖ్యమా .. మూడు వేల కోట్లు ముఖ్యమా

**మొదటి పేజి తరువాయి :**
పార్టీలపరంగా ఇచ్చే రిజర్వేషన్లకు రాజీపడమని, 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేవరకు వదలమని హెచ్చరించారు. సీలింగ్ రాజ్యాంగ విరుద్ధమని.. ముఖ్యమంత్రి మనసు మార్చుకోవాలని కోరారు. 243 (డి 6) ప్రకారం రిజర్వేషన్లను పెంచుతామని జీవో నెంబర్ 9 తెచ్చి ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు. బీసీలు ముఖ్యమా... బడ్జెట్ ముఖ్యమా.. రేవంత్ రెడ్డి తెలుసుకోవాలని సవాల్ విసిరారు. మీ బిచ్చం మాకొద్దని, చట్టబద్ధ రిజర్వేషన్లతో ఎన్నికలకు పోవాలని సూచించారు. బలమైన బీసీ సంఘాలు రాష్ట్రవ్యాప్తంగా ఉన్నాయని, ఈనెల 21 నుంచి తెలంగాణలోని అన్ని జిల్లాలలో నిరసనలు మొదలు పెడతామని అన్నారు. కలెక్టరేట్లు, ఎమ్మార్వో ,ఆర్డీవో కార్యాలయాల ఎదుట నిరసనలకు బీసీలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మంత్రులు, ఎమ్మెల్యేలకు విజ్ఞాపన పత్రాలను ఇచ్చి నిరసనలను వ్యక్తం చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేవరకు వదిలి పెట్టమని, ఒత్తిడి తెస్తానే ఉంటామని ఆయన స్పష్టం చేశారు. సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేష్ మాట్లాడుతూ.. బీసీలు ఉద్యమాలకు సిద్ధం కావాలని అన్నారు. ఈ సమావేశంలో బిసి యువజన సంఘం అధ్యక్షుడు జిల్లపల్లి అంజి, బీసీ సంఘాల అధ్యక్షుడు అనంతయ్య, సి .రాజేందర్, రాందేవ్ మోడీ, పగిళ్ళ సతీష్ ,వెంకటేష్ నేత, ఎత్తడి భీమ్రాజ్ తదితరులు పాల్గొన్నారు

# డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి




**మొదటి పేజి తరువాయి :** మార్గాలను పూర్తిగా నిర్మించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రవేశపెట్టిన ఈగల్ స్పెషల్ యూనిట్ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. నగరాల్లో,విద్యా సంస్థల పరిసరాల్లో,ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌ల్లో,డార్క్‌నెట్ ద్వారా జరిగే లావాదేవీలపై ఈగల్ టీమ్ నిరంతరం నిఘా పెట్టిందన్నారు. రియల్ టైమ్ ఇంటెలిజెన్స్,డేటా విశ్లేషణ,వేగవంతమైన ఆపరేషన్లతో ఈ వ్యవస్థ రాష్ట్ర పోలీసింగ్ విధానాన్ని కొత్త దిశగా నడిపించిందన్నారు. డ్రగ్ మాఫియాను ఒక్కో దశలో ఛేధిస్తూ ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుందని,నేర ప్రపంచాన్ని కట్టడి చేయాలని సి.ఎం. స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారనిన ఆయన పేర్కొన్నారు. మత్తు వ్యసనం వ్యక్తిగత అలవాటుకాదు,ఇది కుటుంబాలను కూల్చివేసే ఒక అగ్నికీల అని ఆయన చెప్పారు. యువత రక్షణ తెలంగాణ భవిష్యత్తు రక్షణేనని రాష్ట్ర ముఖ్యమంత్రి అభిప్రాయమన్నారు. యువతకోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు, కళాశాలల్లో, కౌన్సెలింగ్ సేవలు,స్పోర్ట్స్,కల్చరల్ ఈవెంట్లు,డ్రగ్ ఫ్రీ క్యాంపెయిన్‌లు,మారథాన్‌లు నిర్వహిస్తూ సానుకూల వాతావరణం ఏర్పడుతుందన్నారు. తల్లిదండ్రులు,ఉపాధ్యా యులుసమాజంలోని ప్రతి వర్గం భాగస్వామ్యం అవసరమన్నారు. యువత పునరావాసానికి ప్రత్యేక చర్యలో భాగంగా సైదాబాద్‌లో అబ్జర్వేషన్ హోమ్‌లో పిల్లలకోసం డీ-ఆడిక్షన్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు,చెర్లపల్లి,నిజామాబాద్,చంచల్‌గూడ,సంగారెడ్డిల్లోని జైళ్ళల్లో ప్రత్యేక చికిత్స సేవలు ప్రారంభించామని ఆయన చెప్పారు. పది జిల్లాల్లో ఎన్.జి.ఓ.లతోకల్సి పునరావాస కేంద్రాలు త్వరలో 12 జిల్లాల్లోని ఆసుపత్రుల్లో కొత్త చికిత్సా కేంద్రాలు అందుబాటులోకి రానున్నయని ఆయన చెప్పారు. డ్రగ్స్ ఒకరి జీవితాన్ని నాశనం చేస్తే,దాని ప్రభావం మొత్తం కుటుంబంమీద పడుతుందన,మత్తును వదిలేస్తే,కొత్త జీవితం మొదలవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాకారులు ప్రదర్శించచన నాటక ప్రదర్శన,ఆటలు,పాటలు యువతలో మత్తు వ్యసనంపై అవగాహన కార్యక్రమాలు వీక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి ప్రత్యేకంగా అందరిచేత మాదక ద్రవ్యాల నిరోధక -2025 వైద్య విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ అండ్ చైల్డ్ డిపార్ట్‌మెంట్ కార్యదర్శి అనితా రామచంద్రన్,టిజి ఈగల్ ఫోర్స్ డైరెక్టర్ సందీప్ శాండిల్య,హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి,సీనియర్ సిటిజన్ అండ్ ట్రాన్స్‌జెండర్ విభాగం డైరెక్టర్ శైలజా,హైదరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ జాయింట్ సెక్రెటరి శ్రీకాంత్,గాంధీ హాస్పిటల్ సూపరింటెండెంట్ డా. వాణి, గాంధీ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డా. ఇందిరా,యాంటీ నార్కొటిక్ బ్యూరో ఏసీపీ సీతారాం,వైద్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలలకు రక్షణ కల్పించాలి : ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ఎన్ రెడ్డి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :ప్రైవేటు పాఠశాలల నిర్వహకులపై బెదిరింపులకు పాల్పడుతూ డబ్బులు డిమాండ్ చేస్తున్న వారి నుంచి పాఠశాలల నిర్వవాహకులకు రక్షణ కల్పించాలని తెలంగాణ ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల సంఘం (ట్రస్మా) రాష్ట్ర అధ్యక్షులు ఎస్ ఎన్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారంలోని విఐపి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన మేడ్చల్ జిల్లా నూతన కార్యవర్గ ఎన్నిక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో వరంగల్ జిల్లాలో పిడిఎస్ యూ నాయకులు పాఠశాల యాజమాన్యంపై బౌతిక దాడులకు దిగడం దురదృష్టకరమన్నారు. ఇలాంటి సంఘటనలు రాష్ట్ర వ్యాప్తంగా తరుచుగా జరుగుతూనే ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కుల సంఘాలు, విద్యార్థి సంఘాలు, జేఏసీలు, రాజకీయ పార్టీల అనుబంద సంఘాలు అంటూ ఇలా నిత్యం ప్రతి పాఠశాల వద్ద డబ్బులు డిమాండ్ చేస్తూనే ఉన్నారని అన్నారు. ఇలాంటి వాటిపై ప్రభుత్వం దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ఎంతోమంది పేద విద్యార్థులకు బడ్జెట్ పాఠశాలలు విద్యాబుద్దులు నేర్పిస్తున్నాయని గుర్తు చేశారు. సేవే పరమావధిగా నిర్వహిస్తున్న పాఠశాలలను రక్షణ కరువైందని వాపోయారు. ట్రస్మా రాష్ట్ర కోశాధికారి శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు పాఠశాలల నిర్వహణ కోసం సంఘం తగిన సలహాలు సూచనలను అందిస్తుందని తెలిపారు. ఇఎస్ ఐ, పిఎఫ్, ప్రొఫెషనల్ టాక్స్ తదితర అంశాలపై అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఆయా అంశాలపై రాష్ట్ర కమిటి ఇప్పటికే ఉన్నతాధికారులతో చర్చించామని తెలిపారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు రామేశ్వర్‌రెడ్డి, అధికార ప్రతినిధి రాంచందర్, సత్యారెడ్డి, జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, కోశాధికారి గిరిబాబు లతో పాటు జిల్లాలోని వివిధ మండలాల అధ్యక్ష,కార్యదర్శులు, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు. ట్రస్మా మేడ్చల్ జిల్లా నూతన కమిటి తెలంగాణ ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల సంఘం (ట్రస్మా) జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా కె.శ్రీనివాస్ రెడ్డి, గడ్డమీది బాలరాజు, కె.ఆంజనేయులు, కె.శ్రీనివాస్‌లు, ఎస్.సోమశేఖర్, ధనలక్ష్మి, ఎస్.అశోక్‌రెడ్డి, మథ్యూ జోసఫ్, తాజోద్దీన్, స్వరూప్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బిర్రు ఆంజనేయులు, కార్యనిర్వహక కార్యదర్శులుగా సిహెచ్ నర్సింహులు, ఎస్.ఉపేందర్, సహాయ కార్యదర్శులుగా వీరన్న, జి.మన్‌మోహన్‌రావు, ఎం.సాయిగణేష్, జి.విజయ్ భాస్కర్‌రెడ్డి, టి.లిథియా, సి.శ్రీనివాస్ రెడ్డి, కెవిఎన్ రెడ్డి, ఈ.దశరథ్ గౌడ్, కో ఆప్షన్ సభ్యులుగా సిహెచ్ మహేందర్‌రెడ్డి, ఎస్.చంద్రశేఖర్, ఆనంద్, మల్లిఖార్జున్ రెడ్డి, జితేందర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, రాజిరెడ్డి, శ్రీనాథ్‌రావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



## కబడ్డీ జిల్లా సెలక్షన్ పోటీలలో ద్వితీయ బహుమతి సాధించిన నీరజ



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కాసాని కబడ్డీ అకాడమీ బాచుపల్లి నందు నిర్వహించిన జిల్లా సెలక్షన్ పోటీలలో ప్రభుత్వ జూనియర్ కళాశాల కుత్బుల్లాపూర్ విద్యార్థిని నీరజ ద్వితీయ బహుమతి సాధించింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు మంగళవారం విద్యార్థి నీరజను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నాగేందర్, అధ్యాపకులు ఉపేందర్, పరశురాములు, సాయి కృష్ణ, శ్రీనివాస్, శివశంకర్, అజిత్, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపేట్‌లో ట్రాఫిక్ స్పెషల్ డ్రైవ్



కుత్బుల్లాపూర్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ కార్పొరేషన్ లో మియపూర్ ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. మియాపూర్ సీఐ ప్రశాంత్ ఆధ్వర్యంలో ఎస్సైలు, కానిస్టేబుళ్లు ప్రధాన, అంతర్గత రోడ్లపై ఉన్న వ్యాపార, వాణిజ్య కార్యకలాపాల కారణంగా ఏర్పడుతున్న ట్రాఫిక్ ఇబ్బందుల దృష్ట్యా రోడ్డుకిరువైపులా అక్రమనలను తొలగించారు. ముఖ్యంగా కొబ్బరిబోండాలు, పండ్ల బండ్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, చెరుకు బండ్లు, టిఫిన్ సెంటర్లను తొలగించారు. ఇక రోడ్ల పై ఉన్న గుంతలను పూడ్చివేశారు. నిజాంపేట్ లోని త్రిబుల్ ఆర్ లిక్కర్ మార్ట్, జె ఎస్ వైన్స్ పై చర్యలు తీసుకున్నారు. బాచుపల్లి లోని తాటి బెల్లం వద్ద ట్రెంచ్ కొట్టి ఆయా యాజమాన్యాలకు హెచ్చరికలు జారీ చేశారు. సాయి నగర్ కామన్ వద్ద త్రిబుల్ ఆర్ వైన్స్ వద్ద కూడా ట్రెంచ్ కొట్టి సంబంధిత యాజమాన్యానికి హెచ్చరికలు చేశారు. ఈ సందర్భంగా సీఐ ప్రశాంత్ మాట్లాడుతూ ట్రాఫిక్ సరళీకృతం కోసం కట్టుబడి ఉన్నామని తెలిపారు. ట్రాఫిక్ సమస్య తీర్చడంలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటామని ఫిర్యాదులపై తక్షణం స్పందిస్తామన్నారు. వ్యాపార, వాణిజ్య కార్యకలాపాలు నిర్వహించే వారు బాధ్యతగా ఉండాలని తెలిపారు. తీరు మారని పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.







## శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ప్రతి కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణమే లక్ష్యంగా పనిచేస్తున్నాం

### ఎమ్మెల్యే గాంధీ



కొండాపూర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ప్రతి కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణమే లక్ష్యంగా పనులు చేపడుతున్నట్లు పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ తెలిపారు. మంగళవారం కొండాపూర్ డివిజన్ పరిధిలోని గోల్డెన్ తులిప్ కాలనీ లో రూ. 35 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్డు నిర్మాణ పనులకు కార్పొరేటర్లు హమీద్ పటేల్,నార్నె శ్రీనివాస్ రావులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు మంచి మౌలిక సదుపాయాలు కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నానని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. పనుల్లో జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పీఏసీ చైర్మన్ గాంధీ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు,మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


**NOTICE**
**IN THE COURT OF THE HON'BLE X JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT :: HYDERABAD**
0.S NO. 3179 OF 2025
BETWEEN:
1.Mrs. Thotapally Maheshwari, & others
2.Mr. Thotapally Ujwal
3.Mr. Tanush Kumar ...plaintiffs
AND
The Mandal Revenue office and All concerned ....defendants
To,
The Mandal Revenue office, Musheerabad mandal, Hyderabad district. 500020. 2.All concern
... Defendants
Please take notice that the petitioners herein (1): Thotapally Maheshwari, w/o.Late. Thotapally Shiva kumar (2): Thotapally Ujwal, s/o.late. Thotapally Shiva kumar (3): Thotapally Tanush, S/o. late. Thotapally Shiva kumar has filed the above said petition for " SUIT FOR DECELARATION- THAT THE PLAINTIFFS ARE THE LEGAL HEIRS OF LATE. THOTAPALLY SHIVA KUMAR". The said 0.S is posted to 21-11-2025 for the purpose of your appearance in the matter. Hence you are hereby requested to appear in person on 21.11.2025 at 10.30 A.M. before the above said court, otherwise the matter will be decided in your absence.
// BY ORDER OF THE COURT //
**R.K ASSOCIATES B. GANGADHAR RAO NOUSHEEN FATHIMA**
ADVOCATES 0/0:# 1-8-855/4/1, NALLAKUNTA, SRI RAM HYDERABAD, 500044.



**IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT, AT: L.B.NAGAR**
0.S.No. 813 OF 2025
Between:
1. Smt.Reddy Aruna W/o. Late Reddy Krishna Reddy, aged 66 about years, Occ: Household, 2.Reddy Rajender Reddy S/o.Late Reddy Krishna Reddy, aged 46 about years, Occ: Business, Both are R/0.H.N0.3-8-150, Road No.5,Chandrapuri Colony, L.B.Nagar, Saroornagar, Ranga Reddy District-500035. 3. Smt. Kumbham Hymavathi W/o. K. Surender Reddy, Aged about 47 years, Occ: Business, R/0.H.N0. 8-7-91/16/85/1, PR Teachers Colony, Near B.N.Reddy Nagar, Hasthinapuram, Saroornagar Mandal, R.R.District.
...Plaintiffs
AND
1. The Tahsildar, Saroornagar Mandal, Rangareddy District.
2. All concerned. ..Defendants
NOTICE
To
ALL CONCERNED
Take notice that the plaintiffs have filed the above suit for declaration to declare the plaintiffs as the legal heirs of Late Reddy Krishna Reddy who died on 12.04.2025 leaving behind the plaintiffs and the suit stands posted to 28.11.2025. If any person or persons having any objections or claims, he/they may appear before the above said Court on 28.11.2025 at about 10.30 am either in person or through an Advocate, failing which the matter will be decided basing on the documents available on record.
(By order of the Court)
Sd/- **M.LAXMA REDDY**
# 409, 4" Floor, L.P.T.Market, L.B.Nagar,Hyderabad.
Cell: 9000751761,9059913779.



**IN THE COURT OF THE HON'BLE PRINCIPALJUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISRTRICT AT RJNR**
O.S. NO 581 of 2025
Between:
Jerripothula Kishanand others
...Plaintiffs
AND
The Tahsildar Gandipet Mandal & All Concerned ...Defendants
To
All concerned
Please take notice that the Plaintiffs named above have filed the above suit to declare them as legal heirs of Late.Jerripothula Laxmanand the said matter is posted for appearance on 02-12-2025 at 10.30 AM.
If any person/individual has got any sorts of objection or claim, they may appear before the Hon'ble court either in person or through pleader and submit their objections or claims, before the Hon'ble court, if any, on the above mentioned date and time. Otherwise, the matter will be heard and decided in your absence.
"By order of the court"
DATED: 18-11-2025
M/s **Tekula Maheshwar Rao G. Saritha Rani**
Advocates
Flat No 102, Alekhya Residency H.No. 10-4-35/3, Humayun Nagar, Hyderabad - 500028,Telangana
Ph.No: 9246288929
COUNSEL FOR PLAINTIFFS



**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE-CUM-VII ADDL JUDICIAL MAGISTRATE OF FIRST CLASS: RANGA REDDY DISTRICT, AT: HAYATHNAGAR**
O.S.NO. 1005 of 2025
Between:
Puram Yadagiri and others
... PLAINTIFFS
A N D
1. The Tahsildar, Abdullapurmet Mandal, At: Abdullapurmet (Village & Mandal). ...DEFENDANT No.1
2. All Concerned
...DEFENDANT No.2
To
ALL CONCERNED
Please take notice that the Plaintiffs herein filed the above suit against Tahsildar Abdullapurmet Mandal and All concerned for Declaration to declare the Plaintiffs as the legal heirs of Late Puram Buchaiah and Puram Pentamma. The above case is posted to 16-12-2025 for your appearance.
Therefore, the general public hereby informed that if anybody having objections you may appear before the Hon'ble Prl. Junior Civil Judge At: Hayathnagar Court on 16-12-2025 at 10.30 A.M either in person or through an Advocate, otherwise, the matter will be decided in your absence as exparte.
(BY ORDER OF THE COURT)
**E. MALLESH CH. SATHISH,**
Advocates
# 3-163, Near Registration office, Pedda Amberpet, Abdullapurmet Mandal, Ranga Reddy District.
Phone:8121519950
Counsel for the Plaintiffs.

# కమనీయ దృశ్య కావ్యం కాంతారావు నాటకం





వనస్థలిపురం, మేజర్‌న్యూస్ఃమై హోమ్ అవతార్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (కల్చరల్ వింగ్ ) వారి ఆధ్వర్యంలో మధురం సాంస్కృతిక సేవా సంస్థ నిర్వహణలో శ్రీ సాయి సంతోషి నాట్య మండలి (స్టేషన్ ఘన్‌పూర్ ) సురభి కళాకారుల చేత ఈనెల 11న ఆదివారం సాయంత్రం హై హోమ్ అవతార్ సెంటర్ పార్క్ ఓపెన్ ఎయిర్ థియేటర్‌లో తెలంగాణ తొలి సినీ కథానాయకుడు స్వర్గీయ నట ప్రపూర్ణ టి.ఎల్ కాంతారావు జన్మదినం సందర్భంగా భాస్కరుని సత్య జగదీష్ రచన - దర్శకత్వంలో ప్రదర్శించిన కత్తి కాంతారావు నటకం ప్రేక్షక మహాశయులను ఎంతగానో ఆకట్టుకుంది. ప్రతి సన్నివేశం మనసుకు హత్తుకుంది. జీవిత చరిత్రలను నాటకాలుగా మలచడంలో సిద్ధహస్తుడైన రచయిత, దర్శకుడు జగదీష్, నేపద్య గాయకుడు భాస్కరుని సాయి చరణ్ వ్యాఖ్యానంతో రూపొందించబడిన ఈ నాటకంలో అక్కడక్కడ సందర్భానికి తగ్గట్లుగా ప్రజాదరణ పొందిన సినిమా పాటలను చొప్పించి కాంతారావు జీవిత చరిత్రను దృశ్య కావ్యంగా మలిచాడు. సురిభి కళాకారులు అవసరమైన స్పెషల్ ఎఫెక్ట్ తో నాటకాన్ని రక్తి కట్టించి ప్రేక్షకుల అభిమానాన్ని చూరగొన్నారు. ఇందులో సురభి కళాకారులు సురభి కార్తీక్, హారిక, కొండలరావు, సుకన్య, వెంగమాంబ, రమాలక్ష్మి, కోటేశ్వర్‌రావు, రాయలు, డాక్టర్ కందుకూరి విజయమోహన్, సుధాకర్, జానకి రామయ్య, విజయ్, వెంకటేష్, కృష్ణవేణి, హమాన్వి, సంతోషి, జాహ్నవి, పార్ధసారధి తదితర కళాకారులతోట పాటు హై హోమ్ అవతార్ అపార్ట్‌మెంట్స్ నివాసి, యోగా గురు ఎల్లయిని రామస్వామి యముడి పాత్ర వేసి మెప్పించడం ఒక విశేషం. శ్రీ సాయి సంతోషి నాట్య మండలి సంస్థ నిర్వాహకుడు సంతోష్ కుమార్ ఇతర సభ్యులు నాటకానికి సాంకేతిక సహకా రం అందించారు. సీనియర్ జర్నలిస్టు సినీ విజ్ఞాన విశారద యస్.వి రామారావు ప్రసం గిస్తు రసికతగల అసంఖ్యాక ప్రేక్షకులు హాజరయ్యి మై హోమ్ అవతార్ ప్రాంగణంలో సురభి నాటక ప్రదర్శనలు జరగడం ఆనందదాయకమని, అభినందనీయమని ఏ మాత్రం విసుగు కలిగించకుండా కాంతారావు జీవిత చరిత్రను అధ్బుతమైన నాటకంగా మలిచిన దర్శకుడు భాస్కరుని సత్య జగదీష్ జీవితం ధన్యమైందని అభినందించారు. మోటి వేషనల్ స్పీకర్ శ్రీ పాదరామ్ 30 సంవత్సరాల తరువాత చూసిన ఈ నాటకం తన మనసులో చెరగని ముద్ర వేసిందని తన అనుభవాల్ని పంచుకున్నారు. అలాగే అపార్ట్‌మెంట్ నివాసి అయిన ప్రముఖ టీవీ యాంకర్, రిపోర్టర్, సినీ నటుడైన బిత్తిరి సత్తి, యం.ఎస్ సుబ్బలక్ష్మి, కత్తి కాంతారావు రెండు నాటకాలను సంపూర్ణంగా వీక్షించి, ఎంతగానో ప్రభావితుడైయ్యాననీ, వారి అనుభవాలు తన లాంటి వారికి గుణ పాఠాలుగా మిగిలిపోతాయని వివరించి, వాటిని చూసే అవకాశం కల్పించిన కమిటి వారికి ధన్యవాదాలు తెలియజేస్తు, కళాకారులకు రచయిత దర్శకుడికి తన అభినందనలు తెలియజేశారు. రెండు రోజుల నాటకాలు విజయవంతం కావడానికి సంపూర్ణ సహాయ సహకారాలు అందజేసిన సీనియర్ సిటిజన్స్ కమిటి సభ్యులకు, సెక్యూరిటీ వారికి, సాంకేతిక సిబ్బందికి కమిటి తరపున జమలాపురం రాధాకృష్ణ ధన్యవాదాలు తెలియజేశారు.

# జయహో మహాకవీ..రవీ..అందెశ్రీ!!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : కవి అందెశ్రీకి నివాళిగా 'ఆర్ద్ర' చిప్పిన భావాలు ఇవి..!! ఈ దేహం భూమిపై నడిచింది, గాల్లో ఎగిరింది. ఇప్పుడు భూమిలో చేరింది!నాడు జనగానమై ఉద్యమానికి మార్చ్ సాంగై స్వరాష్ట్రమై నిలిచింది. ఓ గానం ప్రతిధ్వనై ఉరమడం!ఈ దేహం ..కాలం చేయలేదు.చరిత్రై నిలిచింది. కాలాన్ని గెలిచింది. బాలలు పాడుకునే ప్రార్థనాగీతమైంది!నిలువెత్తు జెండా కర్రై..ధిక్కార పతాకమై ఎగురుతుంది! జనాల మధ్యే గర్జించిన పులి, పాటల మండే సూర్యడు..సెలవంటూ వెళ్ళిపోయాడు.మళ్లీ ఏ దిక్కున ఉదయించడానికో!ఆ కవి వెళ్ళి పోయాడు అవును కవులు వెళ్ళిపోతున్నారు. కన్పించినోళ్ళు వెళ్ళిపోతున్నారు.అవును వాళ్ళతో మనం మాట్లాడాం..నవ్వుకున్నాం..ఓ చైతన్యం వెల్లువను స్పర్శించాం! ఆకవి వెళ్ళిపోయాడు..మనసులో ఆయన చోటు పదిలం.జ్ఞాపకమై మెరిసినపుడల్లా గుండెను తడుముకుంటాం..ఇప్పుడైనా కవులను పలకరిద్దాం..చేతులెత్తి మొక్కుదాం!!..దైవత్వపు పరిమళాలు చిందే కవిత్వం ఆయనది. ధర్మాగ్రహం ఉద్యమైతే..అగ్ని జ్వాలలయితే ఎలా ఉంటుందో పామాజికమై మార్పుకు ఎలా దోహదపడ్తుందో సాక్ష్యం అయ్యింది. ఆయన తత్త్వంలో గాంధీనే!రాజీపడని గాయానికి ఆయన దారిదీపం.చౌరస్తాలో నిల్చున్నవాడు నింగిలో ఎగరడం నిజం! దూరం నెట్టబడిన చోటే కనకాభిషేకం..ఇది కదా బతుకంటే..ఇది కదా చావంటే !! జయహో మహాకవీ..రవీ..అందెశ్రీ!!

# 22న సమూహ యువజన సాహిత్యోత్సవం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : గోడల్ని ఛేదించే అక్షరాలు పేరుతో సమూహ యువజన సాహిత్య ఉత్సవం ఈనెల 22న నిర్వహిస్తున్నామని సమూహ సెక్యులర్ రైటర్స్ ఫోరం సభ్యులు తెలిపారు. మంగళవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో సాహిత్య ఉత్సవం కన్వీనర్లు ఏకే ప్రభాకర్, యాకూబ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మెర్సీ మార్గరెట్ లు విలేకరులతో మాట్లాడారు. వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం, కోటిలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 8 గంటల వరకు సాహిత్యోత్సవం నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ ఉత్సవానికి ప్రారంభోపన్యాసం ప్రముఖ తమిళ రచయిత సుకీర్త రాణి, ఆత్మీయ అతిథి వైస్ ఛాన్సలర్ సూర్య ధనుంజయ్, దేవరాజు మహారాజు, వక్తగా పల్లెపట్టు నాగరాజులు హాజరుకానున్నట్లుగా చెప్పారు. 50 ఏళ్లకు పైబడిన రచయితలకు వేదికలు ఉన్నాయి కానీ, యువ రచయితలకు అందుబాటులో లేవన్నారు. దీనికోసం కొత్తగా రాస్తున్నవారికి వేదికగా సమూహ యువజన సాహిత్య ఉత్సవం నిలుస్తుందని అన్నారు. ఈ సమావేశంలో శంకరం, జగన్ రెడ్డి ,యాదగిరి, హతిరాం, చందు శివ, కస్తూరి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. చివరగా కార్యక్రమ బ్రోచర్ ను అందరూ కలిసి ఆవిష్కరించారు.

# నశా ముక్త్ భారత్‌కు బాలానగర్‌లో ఘన ప్రమాణం: డ్రగ్స్ లేని సమాజ స్థాపనకు ప్రతిజ్ఞ

## • బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్ • ఏసీపీ పి. నరేష్ రెడ్డి • సీఐ నరసింహరాజు





కూకట్ పల్లి మేజర్ న్యూస్ : "నశా ముక్త్ భారత్ అభియాన్" 5వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని, బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సీఐ నర్సింహా రాజు ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దేశవ్యాప్తంగా యువతలో మాదకద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన కల్పించడం, వారి సృజనాత్మకతను ప్రోత్సహించడం, భవిష్యత్తును రక్షించడం లక్ష్యంగా ఈ కార్యక్రమం నిరంతరం కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా, బాలానగర్ నర్సాపూర్ క్రాస్ రోడ్స్ వద్ద బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్, ఐపీఎస్, గారి పర్యవేక్షణలో "నశా ముక్త్ భారత్ అభియాన్" ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీ సురేష్ కుమార్ మాట్లాడుతూ... నశా ముక్త్ భారత్ అభియాన్ ప్రమాణాన్ని చదివించి, మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరి పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. యువత, తల్లిదండ్రులు, విద్యాసంస్థలు, సమాజంలో అవగాహన పెంపొందించడం ద్వారా భవిష్యత్ తరాలను రక్షించాల్సిన అవసరం ఉందని ఆయన ప్రత్యేకంగా వెల్లడించారు. అవగాహన, కఠిన చర్యలు, ప్రజల సక్రియ భాగస్వామ్యం ద్వారానే 'నశా ముక్త భారత్' నిర్మాణం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. అనంతరం బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి ప్రసంగిస్తూ... 2026 నాటికి తెలంగాణలో మాదకద్రవ్యాలను పూర్తిగా నిర్మూలించేందుకు పోలీసులు కట్టుబడి ఉన్నారని పేర్కొన్నారు. ఇందుకోసం ప్రచారాలు, శిక్షణ, పునరావాస చర్యలు, సమాజ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ కీలక కార్యక్రమంలో బ్రైట్ కాన్సెప్ట్ హై స్కూల్, శ్రీ సాయి విద్యానికేతన్, బ్రైట్ స్కాలర్స్, సీఐటీడీ, నైపర్ విద్యార్థులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వారందరూ మాదకద్రవ్యాలకు దూరంగా ఉండేందుకు, సమాజాన్ని 'డ్రగ్-ఫ్రీ తెలంగాణ' వైపు నడిపించేందుకు తమ వంతు సహకారం అందిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ అవలోకనం డ్రగ్స్ రహిత సమాజం కోసం సాగే పోరాటంలో ప్రజల భాగస్వామ్యాన్ని బలోపేతం చేసింది. ఈ కార్యక్రమంలో బాలానగర్ ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్, జగద్గిరిగుట్ట సీఐ వెంకటేశం, బాలానగర్ ఎస్ఐలు సరితా రెడ్డి, హాజీ మియా, వినోద్ కుమార్, ఏఎస్ఐ హనుమయ్య ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన జాతీయ ఫార్మసీ వారోత్సవాలు

## టీకాల పరిరక్షణలో ఫార్మాసిస్టుల పాత్ర కీలకం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఇండియన్ ఫార్మస్యూటికల్ అసోసియేషన్ (ఐపిఎ ) తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వ్యంలో ఫార్మసీ విధ్యా సంస్థల సమన్వయంతో నిర్వహిస్తున్న జాతీయ ఫార్మసీ వారోత్సవాలు - 2025 కార్యక్రమాలు నవంబర్ 17న జ్ఞాపురి, ఐఎస్ సదన్ లోని బొజ్జం నరసింహులు ఫార్మసీ కళాశాల ఫర్ వుమెన్ లో గాంభీర్యంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జి. నరేందర్‌రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్, క్యూజి ఫార్మా కన్సల్టెన్సీ హైదరాబాద్ వారు హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రధాన వక్తలుగా బయాలాజికల్ డొమెస్టిక్ వెక్సిన్స్ డివిజన్ డిప్యూటీ జనరల్ మేనేజర్ నవనీత ఎల్. పాలీవాల్, ఐపిఐ అధ్యక్షులు బి. మాధవరెడ్డి, ఐపిఎ ఉపాధ్యక్షులు కె. రాంప్రసాద్‌రెడ్డి, ఐపిఎ సెక్రటరీ వి. ప్రద్యుమ్న, గెస్ట్ ఆఫ్ ఆనర్‌గా డా. ఏ.వి. శ్రీ కాంత్ లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మేనేజ్‌మెంట్ సభ్యులు డా. వి. సుధా, డా. సుజాతగంగాధర్, కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. మణిచంద్రిక, బోధన - అభోధన సిబ్బంది, పెద్ద సంఖ్యలో విధ్యార్దులు పాల్గొన్నారు.

# ఓల్డ్ నేరేడ్‌మెట్‌లో యుజీడి, సీసీ రోడ్ పనులు ప్రారంభం

## అన్ని కాలనీలలో కనీస సదుపాయాల కల్పనకు కృషి : కార్పొరేటర్ శ్రవణ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో ప్రజ లకు అవసరమైన కనీస సదుపాయాల కల్ప నకు తన శక్తి మేర కృషి చేస్తు న్నానని స్థానిక కార్పొరేటర్ శ్రవణ్ అన్నారు. సోమవారం మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని ఓల్డ్ నేరేడ్ మెట్ లో 16 లక్షల రూపాయల అంచనా వ్యయ ంతో దాదాపు 160 మీటర్ల మేర నూత నంగా నిర్మించిన భూగర్భ డ్రైనేజీ (యుజీ డి), సిసి రోడ్డు పనులను ఆయన ప్రారంభిం చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రవణ్ మాట్లాడుతూ ఈ కాలనీలో అనేక సంవత్స రాలుగా డ్రైనేజీ సమస్య ఉందన్నారు. అను నిత్యం ఇళ్లల్లోకి మురికి నీరు వెనక్కి తన్నుకు వస్తుండటంతో సిసి రోడ్డు వేసే ముందు పైప్ లైన్ వేయించానని ఆయన చెప్పారు. తదు పరి సిసి రోడ్డు వేయిస్తున్నట్టు ఆయన తెలి పారు. ఈ కార్యక్రమంలో ఏఈ నవీన్, వాటర్ వర్క్స్ నాగార్జున, రమేష్, బీజేపీ నాయకులు నందుయాదవ్, మురళి గౌడ్, మాధవ్ యాద వ్, రాంచందర్, కటిక నరేష్, శ్రీదేవి, చిట్టీ, శ్రీశైలం, బాబాన్ సింగ్, ఏ.కె సింగ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ సంఘాలు అభివృద్ధిపై దృష్టి సారించాలి

## ఇందిరా నగర్ సంక్షేమ సంఘం నూతన కమిటీ సభ్యులను అభినందించిన ఎమ్మెల్యే కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :సంక్షేమ సంఘాల నిర్వాహకులు అభివృద్ధిపై దృష్టి పెట్టాలని కూకట్ పల్లి నియోజకవర్గం శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని ఇందిరా నగర్ సంక్షేమ ఎన్నికల్లో విజయం సాధించిన కమిటీ సభ్యులను కృష్ణారావు ఆయన క్యాంపు కార్యాలయంలో అభినందించారు. నూతన సంక్షేమ సంఘం అధ్యక్షులు సిహెచ్.గిరిసాగర్, ప్రధాన కార్యదర్శిగా కే.పరుశరాం , కోశాదికారి ఎమ్.చక్రవర్తి లతోపాటు కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. నూతన నూతనంగా ఎన్నికైన కమిటీ వారు బస్తీ సంక్షేమం అభివృద్ధి కోసం పాటుపడాలని తాను కమిటీకి ఎల్లవేళలా అందుబాటులో ఉండి సహాయ సహకారాలు పూర్తిస్థాయిలో అందిస్తానని కృష్ణారావు హామీ ఇచ్చారు. అనంతరం ఇందిరా నగర్ సంక్షేమ సంఘం సభ్యులు కూకట్ పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ ను, బాలనగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహారాజును మర్యాదపూర్వకంగా కలిశారు.

# బీఆర్ఎస్ నాయకులపై బనాయించిన పెట్టిన అక్రమ కేసులు ఎత్తి వేయాలి

## డీజీపీ శివధర్ రెడ్డికి.. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి వినతి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : అకారణంగా మల్కాజిగిరికి చెందిన బీఆర్ఎస్ నాయకు లపై బనాయించిన అక్రమ కేసులను ఎత్తి వేయాలని మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి విన్నవించారు. మంగళ వారం ఆయన, బాధితుడు, బీఆర్ఎస్ నాయకుడు మేకల రాముయాదవ్ తో కలిసి తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డిజిపి) బి.శివధర్ రెడ్డికి వినతి పత్రం అంద జేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఓ కార్యక్రమం లో పాల్గొన్న బీఆర్ఎస్ నేత మేకల రాము యాదవ్ పైన, మరి కొందరు తమ పార్టీ నాయకులపైన, అధికార కాంగ్రెస్ పార్టీ నాయ కులు విచక్షణ రహితంగా దాడి చేయడమే కాకుండా, కాంగ్రెస్ నాయకులు ఒత్తిడితో తిరిగి బాధితులైన బీఆర్ఎస్ పార్టీ నాయకు ల పైనే అక్రమంగా 11 కేసులను బనాయిం చడం జరిగిందని, ఇదేమి న్యాయమని ఆయన వాపోయారు. ఇవి ముమ్మాటికి కాంగ్రెస్ అగ్రనాయకుల ప్రొద్బలంతో మోపిన అక్రమ కేసులేనని, వీటిని కొట్టి వేయాలని ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి, డీజీపీ శివధర్ రెడ్డిని కోరారు

# ఐసీయూలో చికిత్స పొందుతున్న మనీషాను పరామర్శించిన ఎర్రబెల్లి సతీష్ రావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో రౌడీ రాజకీయాలు కొనసాగుతున్నాయని బీఅర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు అన్నారు. జగద్గిరిగుట్ట లోని పద్మజ హాస్పిటల్ కి ఐసీయూలో చికిత్స పొందుతున్న మనిషా ఆయన మహిళను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ
భూదేవి హిల్స్ లో గత కొన్ని సంవత్సరాలుగా నివసిస్తున్న మనిషా అనే మహిళని అదే కాలనీకి చెందిన కొందరు వ్యక్తులు మీ ఇళ్ళు రోడ్డు మీదకి కట్టారు కావున మీరు ఇల్లు కట్టుకున్న ప్రదేశంలో నుంచి కొంత జరగాల్సి ఉంటుంది లేదంటే మేమే కూల్చేస్తాము అని బెదిరింపులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. గత కొన్ని రోజులుగా రకరకాలుగా వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. అయితే నిన్న అతనికి ఉన్న మంది మార్బలంతో వెళ్లి మనిషా అనే మహిళ వారి ఇంటికి వెళ్లి మీ ఇంటికి కొంత భాగం వరకు కూలగొట్టడం జరుగుతుంది అని అన్నారు. వాళ్ళ ఇంటికి హద్దులు అని మార్కింగ్ ఇవ్వడంతో ఆ సమయంలో భయాందోళనకు గురైంది. ఆ మహిళ ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక ఆల్ అవుట్ లిక్విడ్ తాగి ఆత్మహత్యకు పాల్పడింది అని అన్నారు. కుటుంబ సభ్యులని పరామర్శించి ఎటువంటి భయాందోళనలకు గురి కావద్దు అంటూ ఎవరికి భయపడాల్సిన అవసరం లేదు అని అన్నారు. చట్టం తనపని తను చేసుకుంటూ వెళుతుంది మీ ఇల్లు కూలగొట్టాల్సిన అవసరం ఎవరికీ లేదు మీకు తప్పకుండా మేము బిఆర్ఎస్ పార్టీ తరపున అండగా ఉంటాము అని హామీ ఇచ్చి ఆమె చికిత్స కొరకు ఖర్చుల కొరకు కొంత ఆర్థిక సహాయం చేశారు.

## భవాని శంకర పోచమ్మ ఆలయంలో వైభవంగా కార్తీక మాస శివరాత్రి ఉత్సవాలు



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : సైదాబాద్ శంకేశ్వర్ బజార్‌లో ప్రసిద్ధిగా ఉన్న శ్రీ భవాని శంకర పోచమ్మ ఆలయంలో కార్తీక మాసం మాస శివరాత్రి సందర్భంగా భక్తి శ్రద్ధల నడుమ ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ నికేత్ ఆధ్వర్యంలో ఉదయం నుంచే ఆలయ ప్రాంగణం భక్తులతో కళకళలాడింది.ప్రాతఃకాలం శివలింగంపై రుద్రాభిషేకంతో వేడుకలు ప్రారంభమయ్యాయి. అనంతరం అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య రుద్ర హెూమాన్ని నిర్వహించగా, హెూమగుండం చుట్టూ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని హెూత్రసుగంధాలతో ఆధ్యాత్మిక వాతావరణం మరింత బలపడింది.కార్యక్రమంలో ప్రధానాకర్షణగా లక్ష బిల్వార్చన ప్రత్యేక వైభవంగా జరిగింది. భక్తులు కుటుంబసమేతంగా విచ్చేసి బిల్వపత్రాలు సమర్పిస్తూ శివకృప పొందాలని ప్రార్థనలు చేశారు. ఆలయ పరిసరాలు హరహర మహాదేవ శబ్దాలతో మారుమోగాయి.అయితే, కార్తీక మాస పవిత్రతను పురస్కరించుకుని నిర్వహించిన ఈ ప్రత్యేకోత్సవాలకు స్థానిక భక్తులు మాత్రమే కాకుండా పరిసర ప్రాంతాల నుంచి కూడా గణనీయ సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. పూజలు, హెూమాలు, దీవెనలతో సాగిన ఈ మాస శివరాత్రి ఉత్సవాలు భక్తుల నిలకడైన విశ్వాసానికి ప్రతీకగా నిలిచి, కార్యక్రమాలు విజయవంతంగా ముగిశాయి.

### ఖైరతాబాద్ బిర్యానీ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే దానం నాగేందర్



సోమాజిగూడ/మేజర్ న్యూస్,: ఉపాది అవకాశాలను అంది పుచ్చుకుంటూ ముందుకు సాగే యువతకు అన్ని వేళలా అండగా ఉంటామని ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. సోమవారం ఖైరతాబాద్ లైబ్రరి చౌరస్తా సమీపంలో ఏర్పాటు చేసిన ఫ్లేవర్స్ బిర్యానీ కేఫ్ను ఆయన ప్రారంభించారు. సంజీవ్, సాయి తేజా యాదవ్ లు ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ఫ్లేవర్స్ బిర్యాణి కేఫ్ లో అన్ని వర్గాల వారికి అందుబాటులో ఉండే విధంగా రుచికరమైన వంటకాలను క్షణాల్లో అందించే విధంగా ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, కార్పోరేటర్లు, విజయారెడ్డి, సంగీతా శ్రీనివాస్ యాదవ్, మహలక్ష్మి రామ్మోహన్లతో పాటు మహేష్ యాదవ్, జి.క్రిష్ణయాదవ్, లక్ష్మణ్ యాదవ్, రాంరెడ్డి, బాక్సర్ అశోక్, ప్రవీణ్, మధుకర్ యాదవ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ దస్కార్ బజార్ ప్రారంభం

## - భారత హస్తకళల మహెూత్సవం



జుబ్లీహీల్స్, మేజర్ న్యూస్: నగరంలోని కళాభిమానులకు మరో ప్రత్యేక ఆకర్షణగా దస్కార్ 5వ హైదరాబాద్ హ్యాండ్స్ అండ్ కల్చర్ ఫెస్టివల్ అమీర్‌పేట్‌లో ఘనంగా ప్రారంభ్వైంది. నవంబర్ 26 నుంచి డిసెంబర్ 2, 2025 వరకు కొనసాగనున్న ఈ బజార్ ప్రతిరోజూ ఉదయం 11 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ప్రజలకు అందు బాటులో ఉం టుంది. సంద ర్శకులకు ఉచిత ప్రవేశం, ఉచిత పార్కిం గ్సౌకర్యాలు కల్పించడం ప్రత్యేకత.సంప్రదింపు: 091-9599834800 నాలుగు దశాబ్దాలుగా భారతీయ చేతిపనుల వారసత్వాన్ని ఆధునిక ప్రపంచానికి చేరవేస్తూ వస్తున్న దస్%ె%కర్ దూరంగా, మానవ కష్టంతో తయారైన హస్తకళల వైభవాన్ని ప్రజలకు పరిచయం చేస్తోంది. “చేతితో చేసిన ప్రతి ఉత్పత్తి ఒక కథ” అనేది సంస్థ ప్రధాన భావం.
ఈ బజార్‌లో ప్రత్యేక ఆకర్షణలు: మాస్టర్క్రాఫ్ట్స్‌మెన్ రూపొందించిన చేనేత వస్త్రాలు, సహజ రంగులు, ఖుర్జా కుండలు, తోలు పాదరక్షలు, హస్తకళా ఆభరణాలు, ఎంబ్రాయిడరీ ఉత్పత్తులు, సాంప్రదాయ %డ% ప్రాంతీయ జానపద కళలు, సహజ ఫైబర్ ఉత్పత్తులు, ఇంకా ఎన్నో ప్రత్యేక హస్తకళ సృష్టులు. సాంప్రదాయం, కళ, సంస్కృతుల సమ్మేళనంగా నిలుస్తున్న ఈ దస్కార్ బజార్, కళాభిమానులు, సేకరణకారులు తప్పక సందర్శించాల్సిన ప్రధాన ప్రదేశంగా నిలిచింది. వేదిక: కమ్మ సంఘం హాల్, అమీర్‌పేట్ రోడ్, నాగార్జున నగర్ కాలనీ, యెల్లా రెడ్డి గూడ,

### కూకట్ పల్లి పాత శివాలయంలో ఘనంగా శివ-పార్వతుల కల్యాణోత్సవం

#### పాల్గొన్న కార్పొరేటర్ మాధవరం రోజా దేవి, రంగారావు దంపతులు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి సర్కిల్ వివేకానంద నగర్ కాలనీలో కార్తీక మాసం పురస్కరించుకుని కూకట్ పల్లి పాత శివాలయంలో శివ%-%పార్వతుల కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో వివేకానంద నగర్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి, రంగారావు దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివాలయాలు ఆధ్యాత్మిక కేంద్రంగా మారి ఆలయాల్లో పవిత్రమైన కార్తీక మాసం రోజుల్లో ముగియనున్న తరుణంలో ఈ మాసంలో అత్యంత విశేషమైనదిగా పండితులు చెబుతున్నారు. ఈ రోజున భక్తిశ్రద్ధలతో శివుడిని, విష్ణుభగవానుడిని పూజిస్తే, అనేక దోషాల నుంచి విముక్తి లభిస్తుందని, ఈ నెలంతా పూజలు చేసిన పుణ్యఫలం దక్కుతుందని ధర్మశాస్త్రాలు చెబుతున్నాయి అని అన్నారు.

# పరామర్శ..!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :సౌదీ అరేబియాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్ అడిక్ మెట్, విద్యానగర్‌కు చెందిన 18 మంది దురదృష్టకరంగా ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిన వెంటనే, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ నేడు బాధిత కుటుంబాలను వ్యక్తిగ తంగా పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబ సభ్యుల బాధను ఆత్మీయంగా తెలుసుకుని, వారి సమస్యలు, అవసరాలపై వివరాలు సేకరించారు. కుటుంబాలకు అన్ని విధాల సహాయం అందేలా సంబంధిత అధికారులతో మాట్లాడతానని దత్తాత్రేయ హామీ ఇచ్చారు. ఈ ఘోర ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# శ్వాస కష్టంగా ఉంటే సిఓపిడిగా ఆలోచించండి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : శ్వాస కష్టంగా ఉంటే సి. ఒ. పి. డి ( క్రానిక్ అబ్స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్) గా ఆలోచించండి ! నేడు ప్రపంచ సి.ఒ.పి.డి. దినోత్సవం సందర్భంగా , ఊపిరి ఆడకపోవడం లేదా దీర్ఘకాలిక దగ్గు వంటి తేలికపాటి లేదా అప్పుడప్పుడు వచ్చే లక్షణాలను విస్మరించకూడదని ప్రజలను ప్రోత్సహించడం , సకాలంలో వైద్య సలహా మరియు రోగ నిర్ధారణ పొందడం ద్వారా, సి.ఒ.పి.డి వ్యాధిని ముందుగానే గుర్తించి, మెరుగైన చికిత్స పొందవచ్చని , నిత్య హోమియోపతి , సీనియర్ వైద్యుడు డా.గన్నంరాజు దుర్గాప్రసాద్ రావు న్యూస్ టుడే కి తెలిపారు. శ్వాస వ్యాయామాలు , పోషకాహారం, ధూమపానం మానెయ్యడం ద్వారా చాలా మంది సి.ఒ.పి.డి రోగులు చురుకైన, సంతృప్తికరమైన జీవితం కొనసాగించవచ్చని , సి.ఒ.పి.డి వ్యాధిలో ధూమపానం అత్యంత సాధారణ కారణం అయినప్పటికీ , వాయు కాలుష్యం, ప్యాసివ్ స్మోకింగ్, దుమ్ము , పొగ , రసాయనాల వాడకం తో కూడా ఊపిరితిత్తులు దెబ్బతింటాయని, కొన్ని సందర్భాల్లో జన్యు పాత్ర కూడా ఉంటుందని , ఇది ఒక దీర్ఘ కాలిక ఊపిరితిత్తుల వ్యాధి అని డా.దుర్గాప్రసాద్ రావు తెలియజేశారు. మనం పీల్చే గాలిని రక్షించి , స్వచ్ఛమైన గాలిని సృష్టించుకోవడం , సి.ఒ.పి.డి నివారణలో ప్రాథమిక భాగమని , శ్వాసపై ధ్యాసతో సరైన అవగాహన ఉంటే స్వేచ్ఛా జీవితం గడపొచ్చని డా.రావు అన్నారు.

## పది సంవత్సరాలపైబడి క్లెయిమ్ చేసుకోలేని డిపాజిట్లు క్లెయిమ్ చేసుకోవడానికి అవకాశం

### ఆర్.బి.ఐ. రీజినల్ డైరెక్టర్ చిన్మయి కుమార్





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: మీ డబ్బు-మీ హక్కుపై అవగాహన కలిగి ఉండాలని,ప్రజలు పది సంవత్సరాలకుపైబడి తమ డిపాజిట్లను క్లెయిమ్ చేసుకోకుండా బ్యాంకుల్లో,మ్యూచువల్ ఫండ్‌లు,భీమా ఆదాయాలు మొదలైన డిపాజిట్లను క్లెయిమ్ చేసుకోడానికి తగిన వీలు కల్పించడం జరిగిందని ఆర్.బి.ఐ. రీజినల్ డైరెక్టర్ చిన్మయికుమార్ అన్నారు. సోమవారం బాగ్‌లింగంపల్లిలోని ఆర్టీసి కళ్యాణ మండపంలోగల కళా భవనంలో లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో నిర్వహించిన "మీ డబ్బు- మీ హక్కు" అనే థీమ్‌తో అన్ క్లెయిమ్డ్ డిపాజిట్ల పరిష్కారంపై జిల్లా స్థాయి అవగాహన, క్యాంపెయిన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ప్రభుత్వం,ఆర్థిక శాఖలోని ఆర్థిక సేవల విభాగం ఆదేశాల అనుగుణంగా అక్టోబరు,1వ తేదినుంచి 31వ తేది డిసెంబర్‌వరకు క్లెయిమ్ చేయని ఆస్తుల పరిష్కారంకోసంం జాతీయ స్థాయి అవగాహన ప్రభారం జరుగుతుందన్నారు. ఈ ప్రచారంతో ప్రజలు పది సంవత్సరాలపైబడి క్లెయిమ్ చేయని బ్యాంకు డిపాజిట్‌లు,మ్యూచువల్ ఫండ్స్, డివిడెండ్‌లు,భీమా ఆదాయాలు డిపాజిట్ దారులు కాన,వారి వారసులు కాని హక్కుదారులు కాని క్లెయిమ్ చేసుకోడానికి వీలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. ప్రజలు వారికి సంబంధించిన అన్ క్లెయిమ్డ్ ఆర్థిక ఆస్తుల వివరాలు తెలుసుకోడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్వహిస్తున్న ఉధ్యమి పోర్టల్ విచారించవచ్చన్నారు. అనంతరం ఎస్.బి.ఐ. సి.జి.ఎం. ఎస్. రాధాకృష్ణ ప్రసంగిస్తూ క్లెయిమ్ చేయని డిపాజిట్‌లు పెట్టుబడులు వాటి చట్టబద్ధమైన యాజమానులకు తిరిగి ఇవ్వబడతాయన్నారు. జి.ఎం.డి.ఐ.సి పవన్‌కుమార్ మాట్లాడుతూ ఈ క్యాంపెయిన్‌పైన అవగాన కల్పించడానికి జిల్లా కలెక్టర్ ఆఫీస్‌లో ప్రతి సోమవారం రోజు నిర్వహించు ఫిర్యాదులను స్వీకణ దినమని,అక్కడ జిల్లా అధికారులకు వివరించవల్సిందిగా కోరినట్లు ఆయన కోరారు. ఈ సందర్భంగా పంక్షన్ హాల్‌లో వివిధ బ్యాంకులు ఏర్పాటు చేసిన స్టాళ్ళను వచ్చిన అధికారులు ప్రత్యేకంగా సందర్శించి,తిలకించారు. శిబిరం ఏర్పాటు చేయడంతో వినియోగదారులకు ఈ సేవలు అందించారరు. సరైన హక్కుదారులకు సేటిల్‌మెంట్ లెటర్స్‌ను అందించారు. ఈ కార్యక్రమానికి ఎస్.బి.ఐ. జి.ఎం. సతీష్‌కుమార్,ఐ.ఓ.బి. సి.జి.ఎం గోపాల్,యు.బి.ఐ. జి.ఎం. కామేశ్వర్‌రావు,బ్యాంక్ ఆఫ్ బరోడా జి.ఎం. రితేష్‌కుమార్,శ్రీరాం లైఫ్ ఇన్సూరెన్స్ స్టేట్ హెడ్ జాన్ మనోజ్,ఎస్.ఎల్.బి.సి. లీడ్ బ్యాంకు మేనేజర్ పి. నరసింహమూర్తితోపాటు వివిధ బ్యాంకుల ఉన్నత అధికాఉలకు,జిల్లా ఎక్జిక్యూటీవ్ డైరెక్టర్ డా. రమేష్ బాబు, వివిధ బ్యాంకులకు సంబంధించిన ఖాతాదారులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి దివంగత పి. రామస్వామి జయంతి వేడుకలు



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జి,మేజర్‌న్యూస్‌: మాజీ మంత్రి స్వర్గీయ పి. రామస్వామి 89వ జయంతి వేడుకలు మంగళవారం గౌలిగూడ లేబర్ అడ్డా చౌరస్తాలోగల పి. రామస్వామి విగ్రహం ప్రాంగణంవద్ద ఘనంగా జరిగింది. ఈ జయంతి వేడుకల్లో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ,గోషామహల్ ఏమ్మెల్యే టి. రాజాసింగ్,మాజీ ఎం.పి. బూర నర్సయ్యగౌడ్,కార్పొరేటర్లు శంకర్‌యాదవ్,రాకేష్ జైస్వాల్,పి. లాల్‌సింగ్,దర్శన్,ఆలే భాస్కర్,శ్రీవిఠోబా దేవాలయ కమిటీ అధ్యక్షులు వి. కిషన్‌యాదవ్, బాబూగురు,గౌడుగు ఆంజనేయులు ముదిరాజ్, గులాబ్‌సింగ్,రమణ,సంజయ్ ఘనాతే,విశాల్,బి.జె.పి. బేగంబజార్ డివిజన్ సీనియర్ నాయకుడు కట్టా రమేష్ ముదిరాజ్ ఆత్మీయులు,అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి,పి.రామస్వామి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించి, మాజీ మంత్రిగా,ఏమ్మెల్యేగా పి. రామస్వామి స్థానిక ప్రజలకు అందించిన సేవల గురించి గుర్తుచేసుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## అనారోగ్యంతో వాసవి సంఘం ప్రతినిధి గుప్తాజీ మృతి



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: శ్రీకృష్ణ నగర్ శ్రీ వాసవి యువజన సేవా సంఘం ప్రతినిధి, తెలుగు సినీ అండ్ టీవీ ప్రొడక్షన్ అసిస్టెంట్ యూనియన్ సభ్యుడు పుట్టా గుప్తాజీ (గుప్తా) మంగళవారం అనారోగ్యంతో కొల్లూరులోని తన స్వగృహంలో కన్నుమూశారు. వాసవి సంఘం ఆధ్వర్యంలో జరిగే సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని సహాయం చేయడం, అందరితో నవ్వుతూ, సరదాగా ఉండడం, అవసరమైన వారికి అండగా నిలవడం వల్ల గుప్తాజీకి ప్రాంతంలో మంచి పేరు ఉంది.అనకాపల్లి జిల్లా మాడుగుల మండలం కేజేపురం గ్రామానికి చెందిన గుప్తాజీ, దాదాపు 30 ఏళ్ల క్రితం హైదరాబాద్‌కి వచ్చి సినీ రంగంలో అడుగుపెట్టారు. మొదట టీవీ సీరియల్స్‌లో పనిచేసి, అనంతరం ప్రొడక్షన్ అసిస్టెంట్ యూనియన్‌లో సభ్యత్వం తీసుకుని వందల సినిమాల్లో సేవలందించారు. గుప్తాజీకి భార్య సుజాత, కుమారుడు చక్రి, కుమార్తె లిఖిత ఉన్నారు. ఇటీవలి కాలంలో అనారోగ్యంతో బాధపడుతున్నప్పటికీ, ఆరోగ్యం కుదుటపడినప్పుడు షూటింగ్‌లలో కూడా పాల్గొనేవారు.మంగళవారం ఉదయం హాస్పిటల్‌కి వెళ్లేందుకు ఇంటి నుంచి స్వయంగా బయటకు వచ్చి క్యాబ్ ఎక్కే సమయంలో అకస్మాత్తుగా కుప్పకూలారు. పక్కనే ఉన్న తమ్ముడు ప్రసాద్ బాబు, భార్య సుజాత పట్టుకున్నా అప్పటికే ప్రాణాలు విడిచారు. కొన్ని క్షణాల ముందు వరకు సర్వసాధారణంగా నడుస్తూ, ఇంటి నుంచి లిఫ్ట్‌కి, అక్కడి నుంచి కార్ వరకు వచ్చిన గుప్తాజీ ఒక్కసారిగా మరణించడంతో కుటుంబ సభ్యులు, మిత్రులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. విశాఖపట్నం నుంచి బంధువులు చేరుకున్న నేపథ్యంలో బుధవారం ఉదయం 9 గంటలకు అంత్యక్రియలు జరగనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర త్రోబాల్ సంబంధించిన కమిటీలను నేటి నుండి రద్దు

### టీపీసీసీ అధికార ప్రతినిధి, తెలంగాణ త్రోబాల్ అసోసియేషన్ సెవెన్ సైడ్ అధ్యక్షులు సత్యం శ్రీరంగం



బాలానగర్ మేజర్ న్యూస్ : త్రోబాల్ ఫెడరేషన్ అఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్రంలో త్రోబాల్ అసోసియేషన్ సెవెన్ సైడ్ భవిష్యత్తు, పటిష్టత కొరకు త్వరలో నూతన కమిటీలను ఏర్పాటు చేస్తామని తెలియజేస్తూ, గతంలో ఉన్న త్రోబాల్ సంబంధించిన అన్ని కమిటీలను తెలంగాణ రాష్ట్ర త్రోబాల్ అసోసియేషన్ అధ్యక్షులు గా రద్దు చేసినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో త్రోబాల్ ఫెడరేషన్ అఫ్ ఇండియా అధ్యక్షులు రామన్ కుమార్ సాహ్ని, జనరల్ సెక్రటరీ గౌతమ్ కుమార్ సింగ్ ల సూచనలు, సహాయ సహకారాలతో తెలంగాణ క్రీడాకారుల పటిష్టత, భవిష్యత్తు కోసం రాష్ట్ర వ్యాప్తంగా త్రోబాల్ క్రీడాభివృద్ధికి తోడ్పడుతామన్నారు. ఈ మేరకు ఏళ్ల తరబడి జనరల్ బాడీ మీటింగ్‌లు జరగకపోవడం, రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించకపోవడం, కార్యదర్శి ఏకపక్షంగా సభ్యులను తొలగించడం, అంకితభావంతో పనిచేసే సభ్యులను పక్కన పెట్టే ప్రయత్నాలు, క్రీడాకారుల సంక్షేమంపై దృష్టి పెట్టకపోవడం, క్రీడపై సాంకేతిక అవగాహన లేకపోవడం, అలాగే త్రోబాల్ ఫెడరేషన్ అఫ్ ఇండియా (టీఎఫ్ఐ) నిబంధనలు పాటించకుండా అనుబంధ రుసుములు కూడా చెల్లించకపోవడం వంటి తీవ్రమైన అవకతవకలు జరుగుతున్నాయనే కారణాలతో కేంద్ర కమిటీ సూచనల మేరకు అన్ని కమిటీలను రద్దు చేసినట్లు తెలిపారు. అదే విధంగా తెలంగాణ రాష్టంలో భవిష్యత్ లో త్రోబాల్ క్రీడాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయ సహకారతో ముందుకు తీసుకుపోతామని టీపీసీసీ అధికార ప్రతినిధి, తెలంగాణ రాష్ట్ర త్రోబాల్ అసోసియేషన్ సెవెన్ సైడ్ అధ్యక్షులు డా. సత్యం శ్రీరంగం తెలిపారు.

## మంచినీటి, సీవరేజ్ పనులను పరిశీలించిన కార్పొరేటర్ 'పావని'



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః గోల్కొండ చౌరస్తా నుండి ఆర్టీసీ క్రాస్ రోడ్స్ వరకు ఏర్పాటు చేసిన మంచినీటి పైప్‌లైన్ పనులను గాంధీనగర్ కార్పొరేటర్ ఏ.పావనీ వినయ్‌కుమార్ పరిశీలించారు. రూ.55లక్షలతో మంచినీటి పనులు జరుగుతున్నాయి. వీవీగిరినగర్ బస్తీలో నూతన సీవరేజ్‌పైప్ లైన్ పనులను కార్పొరేటర్ పరిశీలించారు. రూ.12లక్షల నిధులతో ఈ పనులు జరుగుతు న్నాయి. బీజేపీ సికింద్రాబాద్‌పార్లమెంట్ జాయింట్‌కన్వీనర్ ఏ.వినయ్ కుమార్‌తో పాటు పలువురు బీజేపీనేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## టీఎఫ్ఐ-తైక్వాండో ఫెడరేషన్‌గా గుర్తింపు!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః తైక్వాండో ఫైడరేషన్ ఆఫ్ ఇండియా ఇది భారతదేశంలో తైక్వాండో కోసం ఏకైక నేషనల్ స్పోర్ట్స్ ఫెడరేషన్ (ఎన్ఎస్ఎఫ్)అని ఢిల్లీ హైకోర్టు తీర్పే ఇవ్వడంపై హర్షం వ్యక్తం అవుతుంది. దేశంలో తైక్వాండో యొక్క కీర్తి,భవిష్యత్తు కోసం ఐక్యంగా ఉండేందుకు తైక్వాండో శిక్షణ పొందిన వారికి ఇది శుభవార్త.టీఎఫ్ఐతో మద్దతుగా నిలబడిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు తెలంగాణ తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షులు డి.సతీశ్‌గౌడ్. ఢిల్లీ హైకోర్టు తీర్పుపై ఆయన హర్షం వ్యక్తం చేసారు. ఇక ఇండియా తైక్వాండో(ఐటీ)కి ఈ తీర్పుతో గుర్తింపు కోల్పోతుందన్నారు.

# మల్కాజిగిరిలో విజయవంతంగా 'యూనిటీ మార్చ్ - మేరా యువ భారత్'

## ఎందరో వీరుల ప్రాణ త్యాగాల ఫలితమే స్వాతంత్ర్య ఫలాలు :ఎంపీ ఈటల రాజేందర్











మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : అనేక మంది వీరుల పోరాటం, ప్రాణత్యాగాల ఫలితమే నేడు మనమందరం అనుభవిస్తున్న స్వాతంత్ర్య ఫలాలు అని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ అన్నారు. ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సంద ర్భంగా కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఇచ్చిన పిలుపు మేరకు మం గళవారం మల్కాజిగిరిలో నిర్వహించిన "యూనిటీ మార్చ్ - మేరా యువ భారత్" కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక బీజేపీ నాయకులతో కలిసి యూనిటీ మార్చ్ ర్యాలీలో ఎంపీ పాల్గొన్నారు. ఆనంద్‌బాగ్ చౌరస్తా డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి మల్కా జిగిరి చౌరస్తా మీదుగా ఎస్ పీ నగర్ సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం వరకు యూనిటీ మార్చ్ నిర్వహించారు. అనంతరం ఆయన సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లా డుతూ, భరతమాత గర్వించే గొప్ప పోరాట యోధుడు, ఉక్కుమనిషి 'సర్దార్ వల్లభాయ్ పటేల్ ' అని, దేశానికి ఆయన చేసిన సేవ లను కొనియాడారు. నేడు ఆయన 150 వ జయం తిని దేశవ్యాప్తంగా ఘనంగా జరు పుకుంటున్నామని తెలిపారు. దేశ స్వాతం త్ర్య సాధన కోసం లక్షలాది మంది చేసిన వీరోచిత పోరాటం, వారి ప్రాణత్యాగాల ఫలి తం నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్రం ఫలాలు అన్నారు.వారి త్యాగాలు మననం చేసుకుని వారు చూపిన బాటలో నడవడం మనందరి కర్తవ్యమన్నారు. అప్పటి వరకూ పరాయి పాలనలో 500 ముక్కలు చెక్కలు గా విడి పోయి వారి చెరలో మగ్గిన ప్రాంతా లన్నీ భారత దేశంలో విలీనం చేయించిన ఘనత సర్దార్ వల్లభాయి పటేల్ కే దక్కు తుందని అన్నారు. దేశభక్తిని పెంచాలి..దేశ మంతా కలిసి మెలిసి ఉండాలనే భావన పెరగాలనే మంచి ఉద్దేశ్యంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సూచన మేరకు ఈ ఉత్సవాల ను ఘనంగా నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇందులో భాగంగా ఈరోజు మల్కాజిగిరి నియోజకవర్గంలో 'యూనిటీ మార్చ్' నిర్వ హించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, మల్కాజిగిరి, మౌలాలి డివిజన్ ల కార్పొరే టర్లు శ్రవణ్ కుమార్, గున్నాల సునీత చంద్రశేఖర్ యాదవ్, రాష్ట్ర నాయకులు ఆర్ కె శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి సందిల రమేష్ గౌడ్, కోశాధికారి జీడి బాలచందర్ గౌడ్, సీని యర్ నాయకులు ప్రియతం రామకృష్ణ, గున్నాల చంద్రశేఖర్ యాదవ్, బక్క నాగరా జు, మేకల మోహన్ యాదవ్, జై శ్రీ రాం కిరణ్ తదితరులు పాల్గొన్నారు




# గ్రంథాలయ ఉద్యమకారుడు కోదాటి నారాయణరావు 24 వ వర్ధంతి నేడు..!

### ▶▶ 'కోదాటి' సేవలను మరచి పోయిన రాష్ట్రప్రభుత్వాలు!

### ▶▶ అధికారికంగా కోదాటి' జయంతి ,వర్ధంతులను నిర్వహించాలి!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : కోదాటి నారాయణరావు 1914 డిసెంబర్15న నల్లగొండ జిల్లా రేపాల గ్రామంలో జన్మించాడు. 2002నవంబర్ 19న (చిక్కడపల్లి)లో తన 88యేళ్ళ వయస్సులో జీవనయానాన్ని ముగించాడు. 111యేళ్ళజయంతికి వచ్చిన కోదాటి గాంధేయవాది.మొదటి తరం కాంగ్రెస్ నేత.నాటి తెలంగాణసాయుధ పోరులో ఉన్న రెండు పోరాట సంఘాలను సమన్వయం చేసిన సారథి. తెలంగాణ వచ్చాక కోదాటిని ప్రభుత్వాలు పట్టించుకున్నది లేదు.శతజయంతిని జరపలేదు.ఆయన జయంతులను అధికారికంగా జరుపలేదు.కనీసం జయంతి వర్ధంతిరోజు ఓ పూలమాల సమర్పించింది లేదు.సంస్మరణ చేసుకుంది లేదు! కోదాటి వెళ్ళిపోయి 23యేళ్ళు పూర్తి అయ్యింది. ఈసారి కాంగ్రెస్ ప్రభుత్వం 'వర్ధంతి'నైనా జరుపుతారా? -అంటే అదీ మర్చిపోయి ఉంటారు.చేసిన కీలక పదువులు ఇవే-ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయం అధ్యక్షులు,భారత గ్రంథాలయ సంఘం ఉపాధ్యక్షులు,హైదరాబాద్ కో-ఆపరేటివ్ యూనియన్ అధ్యక్షులు,ఎకాడమీ ఆఫ్ గాంధియన్ స్టడీస్ ఉపాధ్యక్షులు,గాంధీభవన్ మేనేజింగ్ ట్రస్టీ,హైదరాబాద్ గ్రంథాలయ సంస్థ తొలి అధ్యక్షులు,ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ పరిషత్ ఛైర్మెన్,శ్రీకృష్ణదేవరాయ ఆంధ్రాభాషా నిలయం అధ్యక్షులు,భాగ్యనగర ఖాదీ సమితి కార్యదర్శి..ఇలా ఎన్నో ప్రతిష్టాత్మక పదవులు చేసారు కోదాటి నారాయణరావు. ఉమ్మడి ఏపీలోనూ, తెలంగాణలోనూ గ్రంథాలయ ఉద్యమాన్ని చారిత్రాత్మక పోరుగా నిలిపిన పథగామి కోదాటి నారాయణరావు.ఓయూ నుంచి బీఏ చేసారు.ఎల్ఎల్‌బీ చేసి న్యాయవాధిగా పనిచేసారు.నిజాం నుండి విముక్తమైన తెలంగాణ, మద్రాసు నుండి విడివడిన ఏపీ, ఉమ్మడి ఏపీలో తొలి కాంగ్రెస్‌ప్రభుత్వాల్లో అగ్రనేతలకు సన్నిహితంగా మెలిగారు. ఉన్నత పదవులు పొందారు. మరణించేనాటికి ఉమ్మడి ఏపీ సీఎంగా నారా చంద్రబాబు నాయుడు ఉన్నారు. కోదాటి మరణానికి సీఎం ,ప్రభుతంతో పాటు నాటి ప్రతిపక్ష కాంగ్రెస్ అగ్రనేతలు కోదాటి మరణానికి నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు. కోదాటి సమకాలీన కాలంలో ఉన్న అగ్రసాహితీవేత్తలతో సన్నిహితంగా ఉన్నారు. కాళోజి,దాశరథితో సైతం సన్నిహితంగా ఉన్నారు. ఆరుకు పైగా రచనలు చేసారు. నాటి నేతల పాలన, సాంఘిక చరిత్ర, గ్రంథాలయ ఉద్యమ పరిణామాలను స్వీయ చరిత్రగా ఆయన గ్రంథస్థం చేసారు. కోదాటి ఇద్దరు కుమారులు గ్రంథాలయ ఉద్యోగం చేసిన వారే . వారు ఇప్పుడు మనల్ని వీడి వెళ్ళిపోయారు. వారి కుటుంబసభ్యులు చిక్కడపల్లిలోనే ఉన్నారు. చిక్కడపల్లి సిటీసెంట్రల్ లైబ్రరీ భవన నిర్మాణానికి నాటి రాష్ట్రపతి వీవీగిరి రావడం కోదాటి ప్రతిభకు తార్కాణంగా ఉంది. నేటి కాంగ్రెస్ ప్రభుత్వమైనా కోదాటిని సముచిత రీతిలో సంస్మరణచేసుకోవాలి, గౌరవిం చుకోవాలి!సిటీసెంట్రల్ లైబ్రరీలో కోదాటి విగ్రహ ఆవిష్కరణకు నాటి సీఎం రావడం విశేషం!!తెలుగు నేలపై గ్రంథాల య ఉద్యమాలకు బీజాలు వేసిన అగ్రనేతల్లో కోదాటి వారు ఒకరు. 'కోదాటి'వారికున్న 'స్ఫూర్తి' గల నేతలు నేటి గ్రంథా లయ పురోభివృద్ధికి మార్గద ర్శకులుగా రావాలని పుస్తక ప్రియులు, గ్రంథాలయ ఉద్యమ కారులు కోరుతున్నారు!!



# ధర స్థిరత్వం కేంద్ర బ్యాంకు బాధ్యత

### గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ ఆతిథ్య ఉపన్యాసంలో ఆర్బీఐ పూర్వ గవర్నర్ డాక్టర్ దువ్వూరి



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ధర స్థిరత్వం ప్రధానంగా కేంద్ర బ్యాంకుల బాధ్యత (మనదేశంలో ఆర్బీఐ) అని ప్రముఖ ఆర్థికవేత్త, రిజర్వు బ్యాంకు మాజీ గవర్నర్ డాక్టర్ దువ్వూరి సుబ్బారావు స్పష్టీకరించారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్, హైదరాబాదులో ఆయన 'కేంద్ర బ్యాంకుల ఆర్థిక విధి', 'సమస్యలను పరిష్కరించడం: కేంద్ర బ్యాంకింగ్ భవిష్యత్తు' అనే రెండు అంశాలపై మంగళవారం ఆతిథ్య ఉపన్యాసం చేశారు. ధర స్థిరత్వం కేంద్ర బ్యాంకు బాధ్యత అయినప్పటికీ, సరఫరాలో లోపాలు తలెత్తినప్పుడు పన్ను సర్దుబాట్లు లేదా సబ్సిడీలు వంటి ప్రభుత్వ ఆర్థిక జోక్యం అవసరమన్నారు. ఎన్నికైన ప్రభుత్వాలు స్వల్పకాలిక లక్ష్యాలతో, తిరిగి ప్రజామోదం పొందే లక్ష్యంతో పనిచేస్తాయి కాబట్టి, స్వతంత్ర కేంద్ర బ్యాంకు అవసరమని ఆయన స్పష్టీకరించారు. ధర స్థిరత్వం, వృద్ధి, ఉపాధికి మద్దతు ఇవ్వడం, ఆర్థిక స్థిరత్వాన్ని నిర్ధారించడం అనేవి ఆర్బీఐ ప్రధాన లక్ష్యాలని డాక్టర్ దువ్వూరి చెప్పారు. ధర స్థిరత్వాన్ని తక్కువ, స్థిరమైన ద్రవ్యోల్బణంగా నిర్వచించడం ద్వారా, ద్రవ్య విధానం, రెపో రేటు ద్రవ్యోల్బణం, వినియోగం, పెట్టుబడి, మొత్తం ఆర్థిక కార్యకలాపాలను ఎలా ప్రభావితం చేస్తాయో ఆయన వివరించారు. ద్రవ్యోల్బణం పేదలపై అతి పెద్ద పన్ను'గా డాక్టర్ సుబ్బారావు అభివర్ణిస్తూ, డబ్బుల (కరెన్సీ)పై విశ్వాసాన్ని కొనసాగించడం యొక్క ప్రాముఖ్యతను డాక్టర్ దువ్వూరి వివరించారు. అధిక ద్రవ్యోల్బణం, ప్రతి ద్రవ్యోల్బణం.. రెండూ ఆర్థిక పనితీరును తీవ్రంగా దెబ్బతీస్తాయని పేర్కొంటూ, వడ్డీ రేట్లు, ఓపెన్ మార్కెట్ కార్యకలాపాల ద్వారా ఆర్బీఐ ద్రవ్యతను ఎలా నిర్వహిస్తుందో విశదీకరించారు. ద్రవ్యోల్బణ అంచనాలు స్వీయ-సంతృప్తిగా మారగలవు కాబట్టి, కేంద్ర బ్యాంకులు వాటిని చాలా జాగ్రత్తగా నిర్వహించాలన్నారు. ఆర్బీఐ కీలక విధులను డాక్టర్ సుబ్బారావు ఏకరువు పెట్టారు. కరెన్సీని ముద్రించి-పంపిణీ చేయడం, ద్రవ విధానాన్ని రూపొందించడం, (విదేశీ) మారకపు రేట్లను నిర్వహించడం, ఆర్థిక సంస్థలు, మార్కెట్లను నియంత్రించడం, చెల్లింపు-పరిష్కార వ్యవస్థలను పర్యవేక్షించడం, ప్రభుత్వాలు, బ్యాంకులకు బ్యాంకర్ గా పనిచేయడం, ఆర్థిక అభివృద్ధి ప్రోత్సహించడం, ఆర్థికాభివృద్ధి అందరి దరికి చేర్చడమని ఆయన తెలియజేశారు. 2008 ప్రపంచ ఆర్థిక సంక్షోభాన్ని గుర్తుచేసుకుంటూ, డాక్టర్ రావు ఆర్బీఐ గవర్నర్ గా తన అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. అల్లకల్లోల సమయాల లో విశ్వసనీయత, ప్రశాంతమైన నాయకత్వం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఆర్థిక వ్యవస్థ యొక్క పరస్పర అనుసంధాన స్వభావాన్ని దృష్టిలో ఉంచుకుని, బ్యాంకింగ్, బ్యాంకింగేతర సంస్థలను నియంత్రించడం ద్వారా ఆర్బీఐ రూపాయి క్రమబద్ధమైన కదలికను ఎలా నిర్ధారిస్తుందో, ఆర్థిక స్థిరత్వాన్ని ఎలా నిర్వహిస్తుందో డాక్టర్ దువ్వూరి విశదీకరించారు. విద్యార్థుల ప్రశ్నలకు సమాధానాలిస్తూ, విస్తృతంగా పుస్తకాధ్యయనం చేయమని వారిని ప్రోత్సహించారు. తొలుత, జీఎస్ బీ డైరెక్టర్ డాక్టర్ దివ్య కీర్తి గుప్తా, పీజీ విభాగాధిపతి ప్రొఫెసర్ రనజీ అతిథిని స్వాగతించి, సత్కరించారు. ప్రొఫెసర్ అజయ్ కుమార్ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. విద్యార్థులు ఎస్.శాండిల్య అతిథిని పరిచయం చేయగా, ఆర్.ఎస్.మీనాక్షి, జి.అన్సికలు వందన సమర్పణ చేశారు.

# బంజారాహిల్స్‌లో వ్యక్తి అదృశ్యం...



సోమాజిగూడ/మేజర్ న్యూస్:బంజారాహిల్స్ రోడ్ నం.12 కమాన్ ప్రాంతంలో ఒక వ్యక్తి అదృశ్యమైన ఘటన ఆలస్యంగా బయటకు వచ్చింది. బీహార్ రాష్ట్రానికి చెందిన మున్నీ దేవి (50) బంజారాహిల్స్ పోలీసులకు చేసిన ఫిర్యాదు ప్రకారంఆమె కుటుంబం అక్టోబర్ 5వ తేదీన ఉపాధి కోసం హైదరాబాద్‌కు వచ్చింది. ఇక్కడ కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు.అయితే అక్టోబర్ 16వ తేదీ ఉదయం 11 గంటలకు ఆమె భర్త లాల్ ముఖియా (43) ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. మునీ దేవి కుమారుడు బజరంగ్ తెలిపిన మేరకు అతడు పనిచేస్తున్న ఎమ్మెల్యే కాలనీ వద్దకు లాల్ ముఖియా వెళ్లి తిరిగి ఇంటి వైపు బయలుదేరాడు,. కానీ అప్పటి నుంచి అతని జాడ లేదని కుటుంబసభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు.అదృశ్యుడైన లాల్ ముఖియా మానసిక స్థితి బాగోలేదని, మొబైల్ ఫోన్ కూడా తన వద్ద లేదని మున్నీ దేవి పోలీసులకు తెలిపారు. పరిసర ప్రాంతాల్లో వెతికినా గల్లంతైన వ్యక్తి గురించి ఎలాంటి సమాచారం లభించకపోవడంతో ఆమె అక్టోబర్ 18న ఫిర్యాదు నమోదు చేసుకున్నారు.పోలీసులు కేసు నమోదు చేసి గాలింపు చర్యలు ప్రారంభించారు.. ముఖియా ఆచూకీ తెలిసిన వారు తమకు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# పీపుల్ సెంట్రిక్ డిజిటల్ గవర్నెన్స్‌లో రోల్ మోడల్‌గా తెలంగాణ రాష్ట్రం




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః పీపుల్ సెంట్రిక్ డిజిటల్ గవర్నెన్స్‌లో తెలంగాణ రాష్ట్రంను దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మొడల్‌గా మార్చాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐ.టి.,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు అన్నారు. ఏటా 10లక్షల మంది తెలంగాణ యువతను ఏఐ నిపుణులుగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెటుట్కున్నామన్నారు. మెటా,మీ సేవ సంయుక్త భాగస్వామ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందించిన మీ సేవ సర్వీసెస్ ఆన్ వాట్సాప్‌ను మంగళవారం బంజారహిల్స్‌లోని తాజ్ కృష్ణాలో రాష్ట్ర మంత్రి మంత్రి పాల్గొని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా

### రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు

రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ గవర్నెన్స్ అంటే కేవలం నాలుగు గోడలమధ్య పాలించడం కాదని,రాచరిక పోకడలతో గత బి.ఆర్.ఎస్. ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేసేలా వ్యవహారించిందన్నారు. దేశంలోనే తొలిసారిగా అందుబాటులోకి తెచ్చిన ఏఐ ఆధారిత తెలంగాణ డిజిటల్ ఎక్స్‌ఛేంజ్,ఏఐ సిటీ, ఏఐ యూనివర్సిటీ,తెలంగాణ ఒక బెంచ్ మార్కెట్‌ను సెట్ చేస్తోందన్నారు. ఇతర రాష్ట్రాలు తెలంగాణను అనుసరించేలా మీ సేవద్వారా అందించే 580కు పైగా 38 ప్రభుత్వ విభాగాలకుకు చెందిన పౌర సేవలను ఫింగర్ టిప్స్‌పై వాట్సాప్‌లో ప్రజలకు అందుబాటులోకి తెచ్చామన్నారు. ఈ డిజిటల్ యుగంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా జెన్ ఏఐ,మొబైల్ ఫస్ట్ అప్రోచ్‌ద్వారా పౌర సేవల డెలివరీ ముఖ చిత్రాన్ని మార్చిన ఘనత తెలంగాణకే దక్కిందన్నారు. త్వరలోనే తెలుగు,ఉర్దులోను ఈ సేవలను అందుబాటులోక తీసుకువస్తున్నట్లు,రాబోయే రోజుల్లో ఇతర ప్రభుత్వ విభాగాలకు ఈ వాట్సాప్ సేవలను విస్తరిస్తామన్నారు. టైప్ చేయవల్సిన అవసరం లేకుండా వాయిస్ కమాండ్‌తోనే అందుబాటులోకి తెచ్చేలా తగిన చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ సి.ఎస్. సంజయ్‌కుమార్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి,మీ సేవ కమీషనర్ రవి కిరణ్,మెటా ప్రతినిధి నటాషా తదితరులు పాల్గొన్నారు.

# జలమండలిలో నషా ముక్త్ భారత్ అభియాన్



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):జలమండలిలో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా, మాదకద్రవ్యాల దుర్వినియోగ నిర్మూలనపై అవగాహన కార్యక్రమం జరుపుకొన్నారు. ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో బోర్డు ఉన్నతాధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. పర్సనల్ డైరెక్టర్ మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ ఉద్యోగులచే ప్రతిజ్ఞ చేయించారు.ఆయన మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల వాడకం సామాజిక, మానసిక మరియు శారీరక సమస్యలకు దారితీస్తుంది. యువతను సరైన మార్గంలో పెట్టడమే లక్ష్యంగా నశా విముక్త భారత్ అభియాన్ కార్యక్రమానికి కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టినట్లు.. ఈ ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ డైరెక్టర్ పద్మావతి, సీజీఎంలు, జీఎంలు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రజా అవసరాలకు అనుగుణంగా మెరుగైన సౌకర్యాల కల్పనకు కృషి : ఎమ్మెల్యే గాంధీ

గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : ప్రజా అవసరాలకు అనుగుణంగా మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామని ఎమ్మెల్యే గాంధీ అన్నారు.మంగళవారం గచ్చిబౌలి గౌలిదొడ్డి లో రూ.40 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న స్ట్రాం వాటర్ డ్రెయిన్ లైన్ పనులకు ఎమ్మెల్యే గాంధీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి,జలమండలి అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌలిదొడ్డి ప్రాంతంలోని హ్యుందాయ్ సర్వీస్ సెంటర్ వద్ద వర్షాకాలంలో నీటి నిల్వ కారణంగా ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గుర్తుచేశారు.ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు స్ట్రాం వాటర్ డ్రెయిన్ లైన్ నిర్మాణం ప్రారంభించామని తెలిపారు.ఐటీ కారిడార్ ప్రాంతంలో జనాభా మరియు రహదారి విస్తరణ వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో,మౌలిక వసతుల అభివృద్ధిని అత్యంత ప్రాధాన్యతగా తీసుకుంటున్నామని పేర్కొన్నారు. పనులు పూర్తయిన తర్వాత గౌలిదొడ్డి లో నీటి నిల్వ సమస్య గణనీయంగా తగ్గి ప్రజలకు పెద్ద ఉపశమనం కలుగుతుందన్నారు.శరవేగంగా విస్తరిస్తున్న గచ్చిబౌలి డివిజన్ ను అన్ని రంగాల్లో అభివృద్ధికి ప్రతీకగా నిలుపుతున్నామని అన్ని అన్నారు.పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా డివిజన్ పరిధిలో శరవేగంగా అభివృద్ధి పనులు చేస్తున్నామని తెలిపారు..సమస్యలను ఒక్కొక్కటిగా అధిగమిస్తూ శాశ్వత పరిష్కారం చూపుతున్నామని అన్నారు. అభివృద్ధి పనులకు నిధుల కొరత



లేకుండా ఆదర్శవంతమైన గచ్చిబౌలి డివిజన్ ను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ప్రతీ బస్తీ, కాలనీల్లో కోట్ల నిధులు వెచ్చించి మంచినీరు, రోడ్లు, కరెంటు వంటి సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు.భవిష్యత్తులో జనాభా పెరుగుదలను దృష్టిలో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపర్చే దిశగా తమ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంతు నాయక్ ,జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు ఈఈ శిరీష , ఏ ఈ రషీద్,సీనియర్ నాయకులు నర్సింగ్ నాయక్ ,ప్రసాద్, కిషన్,కృష్ణ, శ్రీశైలం,శ్రీను,డివిజన్ నాయకులు, వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్,కాలనీ వాసులు స్థానిక నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గౌతంనగర్ డివిజన్‌లో తాగు నీటి ఇక్కట్లు

### తక్షణమే తాగు నీటిని విడుదల చేయాలి : తుమట్ల వెంకటేష్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: గౌతంనగర్ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో నెల కున్న తాగు నీటి సమస్య పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి బీ బ్లాక్ అధ్యక్షుడు తుమట్ల వెంకటేష్ యాదవ్ కోరారు. మంగళవారం ఆయన, కాంగ్రెస్ నాయకులు, కాలనీ ప్రజల తో తరలి వెళ్లి సైనిక్ పురి జలమండలి కార్యాలయంలో జీఎం సునీల్ కుమార్ ను కలిసి నీటి సమస్యను వివరించారు. ఈ సందర్భంగా వెంకటేష్ యాదవ్ మాట్లాడు తూ గౌతంనగర్ డివిజన్ పరిధిలోని అన్న పూర్ణ సొసైటీ, హిల్స్ కాలనీ, జెవిఎస్ నగర్, న్యూ వెంకటేశ్వర నగర్, అయ్యన్న నగర్, బీహార్ బస్తీ లలో గత కొన్ని రోజులుగా నీటి సరఫరా జరగక పోవడంతో స్ధానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. స్థానికులు ఈ సమస్యను మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావుకు మొర పెట్టుకున్నారని తెలిపారు. ఆయన ఆదేశాల మేరకు తాము వినతిపత్రం అందజేయడం జరిగిం దన్నారు. ఆయా కాలనీల ప్రజల ఇబ్బందులను గుర్తించి తక్షణమే తాగు నీటిని విడుదల చేయాలని ఆయన కోరారు. దీనికి జీఎం సునీల్ కుమార్ సాను కూలంగా స్పందించారని వెంకటేష్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గౌతంనగర్ డివిజన్ అధ్యక్షుడు వైనాల ప్రవీణ్ కుమార్, వినా యక్ నగర్ డివిజన్ అధ్యక్షుడు యూస ఫ్ బాయ్, సీనియర్ నాయకులు పర మేష్, సాయి, ప్రవీణ్, రాజు, కిష్టమ్మతో పాటు ఆయా కాలనీల ప్రజలు పాల్గొన్నారు

# పేదలకు వరం.. 'సీఎంఆర్‌ఎఫ్' : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి




మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలకు 'సీఎంఆర్‌ఎఫ్' ఓ వరమని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజ శేఖర్ రెడ్డి అన్నారు. మౌలాలి డివిజన్ భరత్ నగర్ కు చెందిన రవీందర్ గత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. స్థానిక బీఆర్ఎస్ నాయకులు ద్వారా సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి బాధి తుడికి మెరుగైన వైద్య చికిత్స అందించే నిమిత్తం సీఎంఆర్‌ఎఫ్ కు దరఖాస్తు చేయిం చారు. దీనిని పరిశీలించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, బాధి తుడు రవీందర్ కు సీఎంఆర్‌ఎఫ్ ద్వారా 60,000 రూపాయలు మంజూరు చేశారు. సంబంధిత చెక్కును మంగళవారం తన క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మర్రి రాజ శేఖర్ రెడ్డి, మౌలాలి డివిజన్ కు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మోనార్ భాగ్యానంద్ రావు, రాజు రాందాసు ముది రాజ్, బాలస్వామి, నవాబ్ లతో కలిసి లబ్ధి దారుడైన రవీందర్ కు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ అనారోగ్యానికి గురైన పేదలకు మెరుగైన వైద్య చికిత్స పొందడానికి సీఎం సంక్షేమ సహాయనిధి కింద అందజేసే ఆర్థిక సహాయం వారికి ఆపన్న హస్తంలా ఉప యోగ పడుతుందన్నారు. సీఎంఆర్‌ఎఫ్ ను పేదలు సద్వినియోగం చేసుకోవాలని కోరా రు. ఈ సందర్భంగా బాధితుడు రవీందర్ మాట్లాడుతూ...తన పేదరికాన్ని, అనారోగ్య స్థితిని అర్థం చేసుకుని మెరుగైన వైద్య చికి త్స కోసం ఆర్థిక సహాయం అందజేసిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఇందుకు సహకరించిన మల్కాజిగిరి ఎమ్మె ల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి, మౌలాలి డివిజన్ బీఆర్ఎస్ నాయకులకు ధన్యవాదాలు తెలి పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయ కులు జానకీ రామ్, సాగర్, సిహెచ్ కృష్ణ, అనార్కలీ తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంత రం కృషి చేస్తున్నామని, ప్రజల సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపా లిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కార్యాలయంలో కలిసారు. ఈ సందర్భంగా స్థానికంగా నెలకొన్న పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు. అనంతరం పలు శుభ కార్యక్రమాల వేడుకల్లో పాల్గొనాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు.



సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా
ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

● రోడ్డు ప్రమాద ప్రమాదాలపై అవగాహన ఉండాలి ● రోడ్డు ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి ● రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రభుత్వ సూచనలు పాటించాలి ● ప్రమాదాల నివారణకు పౌరులుగా ముందుండాలి ● రోడ్డు ప్రమాదాల చట్టాలను అనుసరిస్తే ప్రమాదాల నివారణ చేయవచ్చు ● రోడ్డు ప్రమాదాలు నివారించాలంటే చిన్నప్పటి నుండే విద్యార్థులకు రూల్స్ తెలపాలి




కూకట్ పల్లి, మేజర్ న్యూస్: రోడ్డు ట్రాఫిక్ ప్రమాదం వల్ల ప్రాణాలు కోల్పోయిన, గాయపడిన, ప్రభావితమైన వారిని గుర్తుంచుకోవడానికి ప్రపంచవ్యాప్తంగా ప్రతి నవంబర్ మూడవ ఆదివారం నాడు, వరల్డ్ డే ఆఫ్ రిమెంబర్స్ ఫర్ రోడ్డు ట్రాఫిక్ విక్టింస్, జరుపుకుంటాము. ఇంటర్ కాంటినెంటల్ రోడ్ సేఫ్టీ ప్రోబ్ కాన్ఫిడరేషన్, సంస్థ ఆధ్వర్యంలో వరల్డ్ డే ఆఫ్ రిమెంబర్స్ ఫర్ రోడ్డు ట్రాఫిక్ విక్టింస్ 2025, కార్యక్రమాన్ని కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డ్ 7వ ఫేస్ గీతాంజలి మోడల్ హై స్కూల్ సహకారంతో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గీతాంజలి మోడల్ హై స్కూల్, విద్యార్థులచే వాకథాన్ కార్యక్రమం నిర్వహించబడినది. పాఠశాల ఆవరణ వద్ద క్యాండిల్లు వెలిగించి, రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మలు శాంతి కోసం రెండు నిమిషాలు మౌనం పాటించారు అనంతరం ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ మధ్యకాలంలో బస్సు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబానికి, ఇంటర్ కాంటినెంటల్ రోడ్ సేఫ్టీ ప్రోబ్ కాన్ఫిడరేషన్, సంస్థ సీఈవో సముద్రాల కిరణ్ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు తెలిపారు. ఈ సందర్భంగా సముద్రాల కిరణ్, మాట్లాడుతూ ప్రపంచంలో ప్రతి సంవత్సరము 1.35 మిలియన్ల మనుషులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందుతున్నారని అలాగే సగటున ప్రతిరోజు 3700 మంది ప్రపంచవ్యాప్తంగా ఏదో ఒక మూలన రోడ్డు ప్రమాదంలో మరణిస్తున్నారని పేర్కొన్నారు. ప్రపంచ స్థాయిలో భారత దేశము టాప్ టెన్ లో ఉండటం చాలా బాధాకరమని ఆయన తెలిపారు. ప్రతి గంటకు 53 ప్రమాదాలు నాలుగు నిమిషాలకు ఒక మనిషి రోడ్డు ప్రమాదంలో చనిపోతున్నారని, ప్రతిరోజు 377 మంది రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం ఆందోళనకర పరిణామంగా అభిప్రాయపడ్డారు. రవాణా పరిశోధన, గాయం నివారణ పరిశోధన కేంద్రంబీ ఐ ఐ టి ఢిల్లీబీ మోర్త్‌బీ నిర్వహించిన భారత గణాంకాల ప్రకారం 2023లో 5 లక్షలకు పైగా ప్రమాదాలు జరిగాయి 1,50,000 మంది మరణించారు, దాదాపు సగం మంది భారతీయ రహదారులపై ప్రజలు గాయపడ్డారు. గీతాంజలి పాఠశాల ప్రిన్సిపాల్ కొల్లూరి రవిబాబు మాట్లాడుతూ“రహదారి భద్రతలో శాశ్వత మార్పును నడిపించే ఇంజన్ విద్యార్థులు, యువత మనస్సులు జ్ఞానంతో సాధికారత పొందినప్పుడు, వారు తమ ఇళ్లు, పాఠశాలలు మరియు పరిసరాల్లో సురక్షితమైన వీధులకు అంబాసిడర్‌లు అవుతారు. చిన్నపాటి పొరపాటుతో యావత్ కుటుంబము చెల్లాచెదురైపోతుందని, నిదానమే ప్రధానమని ఆయన అన్నారు. కూకట్‌పల్లి, హౌసింగ్ బోర్డ్ 7వ ఫేస్, నివసితుడు, అనిల్ మాట్లాడుతూ “విషాదానికి వ్యతిరేకంగా అవగాహన అనేది మొదటి కవచం. స్థిరమైన సీట్ బెల్ట్, హెల్మెట్ వాడకం, హుందాగా డ్రైవింగ్ చేయడం, వేగ పరిమితులను ఖచ్చితంగా పాటించడం, ట్రాఫిక్ నియమాలు పాటించడం ద్వారా మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గీతాంజలి మోడల్ హై స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, కాలనీవాసులు వాసిరెడ్డి లక్ష్మీనారాయణ, మస్తాన్, నాలి వెంకటేశ్వరరావు, పాల్గొనడం జరిగింది.

# ఘనంగా టాస్కా రాష్ట్ర ఉపాధ్యక్షులు పానుగంటి ప్రతాప్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన సీనియర్ సిటిజన్స్, ప్రజా ప్రతినిధులు, నాయకులు





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃటాస్కా రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిహెచ్‌ఎంసి ఎల్బీనగర్ సర్కిల్ ఆసరా ఉపాధ్యక్షులు, ఎఫ్‌సిఐ కాలనీ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు పానుగంటి ప్రతాప్‌రెడ్డి 85వ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఆసరా ఎల్బీనగర్ సర్కిల్ కమిటి ఆధ్వర్యంలో వనస్థలిపురం డివిజన్ పరిధిలోని ఎఫ్‌సిఐ కాలనీలో సీనియర్ సిటిజన్స్ భవన్‌లోజరిగిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఎల్బీనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, బిజెపి నాయకులు సామ రంగారెడ్డి, వనస్థలిపురం డివిజన్ కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి, జస్టిస్ చంద్రయ్య, తెలంగాణ రాష్ట్ర టాస్క అధ్యక్షులు పి. నరసింహారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చౌదరి, రంగారెడ్డి జిల్లా టాస్క అధ్యక్షులు చీమర్ల కృష్ణారెడ్డి, వైస్ ప్రసిడెంట్ ఆర్. నర్సయ్య, వనస్థలిపురం ఫేస్ -1, ఫేస్ - 2 నుంచి టాస్క రంగారెడ్డి జిల్లా కమిటి సభ్యులు రాంరెడ్డి, సింగిరెడ్డి సుధాకర్‌రెడ్డి, ఎఫ్‌సిఐ కాలనీ సీనియర్ సిటిజన్స్, టాస్క జిల్లా సభ్యులు తదితర వయో వృద్ధులంతా ప్రతాప్‌రెడ్డికి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎఫ్‌సిఐ కాలనీ పారిశుద్య కార్మికులు సైతం ప్రతాప్‌రెడ్డిని శాలువాలతో సత్కరించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నిరంతరం కాలనీ పరిశుభ్రత కోసం శ్రమిస్తున్న పారిశుద్య కార్మికులను ప్రతాప్‌రెడ్డి శాలువాలతో సత్కరించారు.

# “నశా ముక్త్ భారత్”కు బాలానగర్‌లో ఘన ప్రమాణం

### డ్రగ్స్ లేని సమాజ స్థాపనకు ప్రతిజ్ఞ



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: “నశా ముక్త్ భారత్ అభియాన్” 5వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని, బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సీఐ నర్సింహా రాజు ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దేశవ్యాప్తంగా యువతలో మాదకద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన కల్పించడం, వారి సృజనాత్మకతను ప్రోత్సహించడం, భవిష్యత్తును రక్షించడం లక్ష్యంగా ఈ కార్యక్రమం నిరంతరం కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా, బాలానగర్ నర్సాపూర్ క్రాస్ రోడ్స్ వద్ద బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్, ఐపీఎస్, గారి పర్యవేక్షణలో “నశా ముక్త్ భారత్ అభియాన్” ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీ సురేష్ కుమార్ మాట్లాడుతూ... నశా ముక్త్ భారత్ అభియాన్ ప్రమాణాన్ని చదివించి, మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరి పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. యువత, తల్లిదండ్రులు, విద్యాసంస్థలు, సమాజంలో అవగాహన పెంపొందించడం ద్వారా భవిష్యత్ తరాలను రక్షించాల్సిన అవసరం ఉందని ఆయన ప్రత్యేకంగా వెల్లడించారు. అవగాహన, కఠిన చర్యలు, ప్రజల సక్రియ భాగస్వామ్యం ద్వారానే ‘నశా ముక్త భారత్’ నిర్మాణం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. అనంతరం బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి ప్రసంగిస్తూ... 2026 నాటికి తెలంగాణలో మాదకద్రవ్యాలను పూర్తిగా నిర్మూలించేందుకు పోలీసులు కట్టుబడి ఉన్నారని పేర్కొన్నారు. ఇందుకోసం ప్రచారాలు, శిక్షణ, పునరావాస చర్యలు, సమాజ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ కీలక కార్యక్రమంలో బ్రైట్ కాన్సెప్ట్ హై స్కూల్, శ్రీ సాయి విద్యానికేతన్, బ్రైట్ స్కాలర్స్, సీఐటీడీ, నైపర్ విద్యార్థులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వారందరూ మాదకద్రవ్యాలకు దూరంగా ఉండేందుకు, సమాజాన్ని ‘డ్రగ్-ఫ్రీ తెలంగాణ’ వైపు నడిపించేందుకు తమ వంతు సహకారం అందిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ అవలోకనం డ్రగ్స్ రహిత సమాజం కోసం సాగే పోరాటంలో ప్రజల భాగస్వామ్యాన్ని బలోపేతం చేసింది. ఈ కార్యక్రమంలో బాలానగర్ ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్, జగద్గిరిగుట్ట సీఐ వెంకటేశం, బాలానగర్ ఎస్ఐలు సరితా రెడ్డి, హాజీ మియా, వినోద్ కుమార్, ఏఎస్ఐ హనుమయ్య ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# భారత మోటార్ క్రీడలకు బిగ్ బాస్ తెలుగు కొత్త వేదిక



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : బిగ్ బాస్ తెలుగు ఈ వారం వేగం, శబ్దం, ఉత్సాహంతో సందడి చేసింది. భారత మోటార్ క్రీడలను దేశవ్యాప్తంగా ప్రేక్షకులకు చేరవేయాలన్న లక్ష్యంతో హైదరాబాద్ బ్లాక్‌బర్డ్స్ జట్టు యజమాని నటుడు నాగ చైతన్య బిగ్ బాస్ వేదికపై ప్రత్యేక ఎపిసోడ్‌లో కనిపించారు. షో వ్యాఖ్యాత నాగార్జునతో కలిసి మోటార్ క్రీడల సందడిని ప్రేక్షకులకు ప్రత్యక్షంగా చూపించారు.ఇందులో భాగంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో భారత రేసింగ్ ఉత్సవంలో పాల్గొనే హైదరాబాద్ బ్లాక్‌బర్డ్స్ జట్టు, లీగ్‌లో పోటీ పడుతున్న డ్రైవర్లు, అలాగే రేసింగ్ ప్రమోషన్స్ సంస్థ ప్రధానులు పాల్గొన్నారు. ప్రొఫెషనల్ రేసింగ్ ఎలా పనిచేస్తుందో, డ్రైవర్లు ఏ విధంగా సిద్ధమవుతారో, ట్రాక్‌పై జరిగే వేగ పోరుకు అవసరమైన నైపుణ్యాలు ఏమిటో ప్రేక్షకులకు ప్రత్యక్ష అవగాహన కల్పించారు. రేసింగ్ పట్ల తన ఆసక్తిని వివరించిన నాగ చైతన్య మాట్లాడుతూ“మోటార్ క్రీడలు నా జీవితంలో ఒక ప్రత్యేక ఉత్సాహం. హైదరాబాద్ బ్లాక్‌బర్డ్స్ జట్టును నడపడం ద్వారా ఆ ఆసక్తి మరింతగా పెరిగింది. భారత రేసింగ్ లీగ్ దేశంలో మోటార్ క్రీడలకు కొత్త ఊపిరి నింపింది. ఈ అనుభవాన్ని బిగ్ బాస్ వేదికపై ప్రేక్షకులతో పంచుకోవడం నాకు ఎంతో ప్రత్యేకంగా అనిపించింది” అని అన్నారు. రేసింగ్ ప్రమోషన్స్ సంస్థ అధినేత అఖిలేష్ రెడ్డి మాట్లాడుతూ నాగ చైతన్య ఈ లీగ్‌కు ముఖచిత్రం లాంటివారు. ఆయన పాల్గొనడం వల్ల రేసింగ్ సాధారణ ప్రేక్షకులకు కూడా చేరువైంది. భారత రేసింగ్ లీగ్ ప్రపంచంలో తొలిసారిగా మహిళలు%-%పురుషులు కలిసి పోటీ పడే విధానాన్ని అమలు చేసింది. ప్రతి జట్టులో ఒక మహిళా డ్రైవర్ తప్పనిసరి. రాబోయే గోవా, ముంబై రోడ్డు రేసులకు నాగార్జున గారికి ప్రత్యేక ఆహ్వానం ఇచ్చాం” అని తెలిపారు. కొయంబత్తూరు రేసుల ముగింపుకి హైదరాబాద్ బ్లాక్‌బర్డ్స్ కారు సంఖ్య 31 అత్యధిక పాయింట్లు సాధించి వ్యక్తిగత ర్యాంకుల్లో ముందంజలో ఉంది. జట్టు ర్యాంకింగ్స్‌లో కూడా కేవలం ఒక పాయింట్ తేడాతో అగ్రస్థానంలో కొనసాగుతోంది. జనవరి%-%ఫిబ్రవరి నెలల్లో జరుగనున్న గోవా, ముంబై రోడ్డు రేసులు ఈ సంవత్సరం లీగ్ టైటిల్ పోరును మరింత ఉత్కంఠభరితంగా మార్చనున్నాయి. సెలబ్రిటీ జట్టు యజమానులు, అంతర్జాతీయ డ్రైవర్లు, నగర వీధుల్లో జరుగనున్న వేగ పోటీలు ఈ అన్నిటితో భారత రేసింగ్ లీగ్ దేశ మోటార్ క్రీడలకు కొత్త దిశను చూపిస్తోంది. అన్ని రేసులూ ప్రత్యక్ష ప్రసారంగా డిజిటల్ వేదికల్లో అందుబాటులో ఉండనున్నాయి.

# అయ్యప్ప పడిపూజ అద్భుత నేపథ్యం

● భక్తి శ్రద్ధలతో లక్ష్మీ గణపతి హెూమం అభినందనీయం ● భక్తి మార్గానికి అయ్యప్ప స్వామి మాలాధారణ ● అయ్యప్ప భక్తులను అభినందించిన సినీ నటుడు సుమన్



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: అయ్యప్ప పడిపూజ అద్భుతంగా పద్యం అని సినీ నటుడు సుమన్ అన్నారు. ఆసియాలో అతిపెద్ద కాలనీగా పేరుందిన కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలోని రోడ్ నెంబర్ 3 ప్రక్కన గల శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో కార్తీకమాసం సందర్భంగా నిర్వహించిన లక్ష్మీ గణపతి హెూమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం సినీ నటుడు సుమన్ మాట్లాడుతూ మానసిక ప్రశాంతత కోసం అయ్యప్ప మాలాధరణ ఎంతగానో ఉపయో గపడుతు ందన్నారు. అయ్యప్ప మాలాధారణతో శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం అభినందనీయమన్నారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారితో పాట అయ్యప్ప మాల ధరించిన భక్తులను ఘనంగా సత్కరించారు.

## “ఒక గొప్ప మార్పునకు ఇదే శ్రీకారం” కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించిన రాష్ట్ర డి.జి.పి. బి.శివధర్‌రెడ్డి






సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: హైదరాబాద్ సిటీ పోలీసులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇచ్చేందుకు “ ఒక గొప్ప మార్పునకు ఇదే శ్రీకారం”అనే కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించడం జరిగిందని రాష్ట్ర డి.జి.పి. బి. శివధర్‌రెడ్డి అన్నారు. మంగళవారం బంజారహిల్స్ రోడ్డు నెం.12లోని టిజిఐసిసిసి ఆడిటోరియంలో ప్రత్యేకంగా నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్‌తోకల్సి శిక్షణా మెటిరీయల్ ప్రతులను ఆవిష్కరించి ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించి ప్రసంగించారు. ఈ సందర్భంగా డి.జి.పి. మాట్లాడుతూ పోలీసు సిబ్బందిలో నైపుణ్యాలను పెంపొందించి,ప్రజలను మరింత మెరుగైన సేవలను అందించడమే ఈ శిక్షణ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యమన్నారు. హైదరాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని 19,488 మందికి దశలవారిగా శిక్షణను ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. హైదరాబాద్ సిటీ పోలీస్‌కు ఘనమైన చరిత్ర ఉందని,అందరికిక ఈ తరహా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం ఇదే మొదటిసారన్నారు. క్షేత్రస్థాయి సిబ్బందికి శిక్షణ ఇచ్చేందుకుగాను 178 మందిని ప్రత్యేక శిక్షకులను ఏంపిక చేశామని,అందులో 74 మంది ఏ.సి.పి.లు,98 మంది ఇన్‌స్పెక్టర్లు,రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు,ఆరుగురు ఏస్.ఐ.లు ఉన్నారన్నారు. వీరందరికి ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్ కార్యక్రమాన్ని నిర్వహించి,వీరంతా తమ తమ డివిజన్ల పరిధిలోని సిబ్బందికి తగిన శిక్షణను ఇస్తారన్నారు. పోలీసింగ్‌లో వస్తోన్న మార్పులకు అనుగుణంగా ప్రతి ఒక్కరు రీ స్కిల్లింగ్ కావల్సిన అవసరం ఎంతో ఉందని, ఉద్యోగి జీవితంలో శిక్షణ ఎంతో కీలకపాత్రను పోషిస్తుందన్నారు. గతంతో పోల్చితే ప్రస్తుతం ప్రజల్లో చైతన్యం పెరిగిందని,అందుకు అనుగుణంగా పోలీసుల ప్రవర్తనలో మార్పు రావల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. పోలీసు వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం మరింత పెంచడంలో ఈ శిక్షణ ఎంతో దోహదం చేస్తుందన్నారు. ఒక గొప్ప మార్పునకు ఇదే శ్రీకారం అనే పేరుతో సిబ్బంది అందరికి నైపుణ్యావృద్ధి శిక్షణ అనే ఆలోచన మంచిందంటూ,ఈ కార్యక్రమాన్ని నర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ ప్రసంగిస్తూ ఏ సంస్థ అయినా అభివృద్ధి చెందాలంటే సిబ్బందికి శిక్షణ ఎంతో అవసరమని,ఈ శిక్షణ పోలీసుల్లో మరింత నైపుణ్యం పెంచడానికి ఎంతో దోహదం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమాన్ని ఒక నెల నుంచి కసరత్తుచేసి,మంచి ప్రణాళితో ప్రారంభిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరిని ఒక సమర్ధవంతమైన పోలీస్ అధికారిగా తీర్చిదిద్దేలా రూపొందించామని, గతాన్ని తెలుసుకుని భవిష్యత్తు దిశలో ముందుకు తీసుకెళ్ళుతుందన్నారు. ప్రవర్తన ,పనితీరే పోలీస్ ప్రతిష్టను మరింత ఇనుమడింపజేస్తుందన్న విషయాన్ని సిబ్బంది గుర్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ సి.పి. ఎం. శ్రీనివాస్,జాయింట్ సి.పి. పరిమళ హానా నూతన్, డి.సి.పి.లు రక్షితా కృష్ణమూర్తి, కె. అపూర్వరావు, శ్వేత,స్నేహా మెహ్రా, బి. బాలస్వామి, శిక్షణ ప్యాకల్టీలు జి. యుగంధర్, ఏ. మల్లేష్, నళినీలతోపాటు అన్ని జోన్ల డి.సి.పి.లు తదితరులు పాల్గొన్నారు.

## సౌదీలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన మృతులకు నివాళులు అర్పించిన టిఎన్‌జిఓ నేతలు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: సౌదిలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన హైదరాబాద్‌కు చెందిన 45 మంది మృతదేహాలకు మంగళవారం నాంపల్లి గృహకల్పలోని జిల్లా యూనియన్ కార్యాలయంలో టి.ఎన్.జి.ఓ.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిల్లా యూనియన్ నేతలు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌జివో సెంట్రల్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. ఎస్.ఎం. హుస్సేనీ,హైదరాబాద్ జిల్లా యూనియన్ అధ్యక్షులు విక్రమ్‌కుమార్,కార్యదర్శి కురాడి శ్రీనివాస్ తదితరులు పాలొని,ప్రమాద మృతుల కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా డా. ఎస్. ముజీబ్ హుస్సేనీ మాట్లాడుతూ సౌది రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు ఐదు లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియాను ప్రకటించినందుకు ప్రత్యేకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ దుఃఖ సమయంలో మృతుల కుటుంబాలకు యూనియన్ తరపున ప్రగాఢ సానుభూతినపి తెలియజేస్తున్నట్లు,మృతుల బాధిత కుటుంబాలకు తక్షణమే ఐదు లక్షల ఏక్స్‌గ్రేషియాను ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు. బాధిత కుటుంబాలకు త్వరగా ఏక్స్‌గ్రేషియా త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని,టిఎన్‌జివో ఉద్యోగులుకూడా మృతుల కుటుంబాలకు అవసరమైన ఏ సహాయం చేయడానికైనా సిద్ధంగా ఉంటామని ఆయన చెప్పారు. బాధిత కుటుంబాలకు అండగా నిలబడడం ఎంతో అభినందనీయమన,ఇలాంటి రొడ్డు ప్రమాదాలు సంభవించకుండా సౌదీ ప్రభుత్వం రోడ్డు భద్రత చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఈ నివాళి కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కె.ఆర్.రాజ్‌కుమార్,జె. బాల్‌రాజ్, ఖాలీద్, శంకర్,శ్రీధర్,పర్వతాలుతోపాటు పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

## దైవనామ స్మరణలతో అమీర్‌పేట్ ఎంసిహెచ్ మైదానం మార్మోగింది



ఖైరతాబాద్ మెజార్ న్యూస్ : కార్తీక మాసాన్ని పురస్కరించుకుని నిర్వహించిన కార్తీక మహోత్సవం 2025 అంగరంగ వైభవంగా ముగిసింది. నవంబర్ 14 నుంచి 16 వరకు మూడు రోజులపాటు అమీర్‌పేట్ ఎంసిహెచ్ మైదానం భక్తులు, దైవనామ స్మరణలు, హోమాలు, వ్రతాల శోభతో సందడిగా మారింది. ప్రతి రోజు ప్రత్యేక పూజలు, హోమాలు, పారాయణాలతో భక్తుల సందడి అట్టహాసంగా కొనసాగింది. హైబిజ్ వన్ సంస్థ వ్యవస్థాపకురాలు, ఎండీ డాక్టర్ జె.సంధ్యా రాణి సమగ్రంగా ఈ మహోత్సవాన్ని నిర్వహించారు. “హైదరాబాద్ నలుమూలల నుంచే కాదు, పరిసర జిల్లాలనుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చారు. ఇలాంటి కార్యక్రమాలు సనాతన ధర్మ విలువలను కొత్త తరానికి పరిచయం చేస్తాయి” అని ఆమె తెలిపారు. మొదటి రోజు శ్రీ గణపతి హోమం అనంతరం వేదాద్రి అర్చకుల వేదోచ్చారణల మధ్య శ్రీ మహా చండీ హోమం శాస్త్రోక్తంగా నిర్వహించబడింది .మల్లారెడ్డి విశ్వవిద్యాపీఠం ఉపాధ్యక్షురాలు డాక్టర్ సీహెచ్. ప్రీతి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని హోమంలో ప్రత్యేక పూజలు చేశారు. వందలాది మంది భక్తులు ప్రారంభదినంలోనే పాల్గొని ఆశీర్వాదాలు పొందారు.రుద్రాభిషేకం, పడిపూజతో అంతర్యామి నినాదం రెండో రోజు కీసరగుట్ట దేవస్థానం వారి ఆధ్వర్యంలో రుద్రాభిషేకం, రుద్ర హోమం నిర్వహించబడింది. అనంతరం శివపార్వతుల కళ్యాణం భక్తులను ఆకట్టుకుంది .సాయంత్రం అడికె కార్తీక్ స్వామి ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా, తరువాత బ్రహ్మశ్రీ శ్రీనివాసశర్మ గురుస్వామి వారు చేసిన అయ్యప్ప స్వామి పడిపూజ విశేష ఆదరణ పొందింది. ఈ కార్యక్రమానికి శాసన సభ్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్ హాజరై స్వామిని దర్శించుకున్నారు. భక్తుల ఆటపాటలతో స్టేడియం నిండా ఆధ్యాత్మిక హర్షోల్లాస వాతావరణం నెలకొంది. సత్యనారాయణ వ్రతం భక్తులను ఆకర్షించింది అన్నవరం దేవస్థానం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత మహోత్సవం విశేషంగా సాగింది. స్థానిక కార్పొరేటర్ కేతినేని సరళ ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన అన్ని పూజల్లో పాల్గొని భక్తుల అభినందనలు అందుకున్నారు. ఇలాంటి శుభకార్యాలు ప్రజల్లో దైవభావన పెంచుతాయి” అని ఆమె పేర్కొన్నారు. సేవాభావం మూడు రోజులపాటు సుమారు 25 వేలకుపైన భక్తులు మహోత్సవాన్ని ప్రత్యక్షంగా అనుభవించారు. ప్రతి రోజు పెద్ద సంఖ్యలో భక్తులకు అన్నప్రసాదం అందించబడింది. కార్యక్రమ విజయం పట్ల నిర్వాహకులు డాక్టర్ జె.సంధ్యా రాణి సంతోషం వ్యక్తం చేస్తూ భక్తుల ఆశీస్సులు, సేవాభావం, సాత్వికత%ౌ% ఇవే కార్తీక మహోత్సవాన్ని విజయవంతం చేశాయి. రాబోయే రోజుల్లో మరిన్ని ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తాం” అని తెలిపారు.

## మత్తు పదార్థాలపై అవగాహన సదస్సు కార్యక్రమం






నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీలో గంజాయి బెల్ట్ షాపుల నిర్మూలించాలని ప్రజలకు సేవలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సభావత్ రామచంద్రనాయక్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు నాగరాజు నాయక్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐపీఎస్ రామ్ రెడ్డి నాయక్, అడిషనల్ డిసిపి తేజావత్ రాందాస్ నాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు నాయక్, సేవలాల్ సేన జాతీయ సంస్కృతిక సేన డాక్టర్ ఎస్పీ నాయక్, బాచుపల్లి సిఐ సతీష్ కుమార్, దళిత రత్న అవార్డు గ్రహీత మేకల నాగేష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సదస్సును ఉద్దేశించి ఐపీఎస్ రామ్ రెడ్డి మాట్లాడుతూ యువత గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల బారిన పడవద్దని, వాటి మహామ్మారిలో పడి బతుకులను నాశనం చేసుకోవద్దని సూచించారు. గంజాయి మత్తు పానీయాలు సరఫరా చేసిన వారికి, సేవించిన వారికి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని బాచుపల్లి సిఐ సతీష్ సూచించారు. అడిషనల్ డీసీపీ తేజావత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ ఎవరైనా గంజాయి విక్రయాలు జరిపితే పోలీసులకు 1933 అన్న నెంబర్ కి వెంటనే సమాచారం అందించాలని తెలిపారు. సేవలాల్ సేన కమిటీ రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు మాట్లాడుతూ యువత చెడిపోవడానికి వారి యొక్క తల్లిదండ్రులు సమాజం కూడా కారణం అవుతుందని, గంజాయి డ్రగ్స్ మద్యపానానికి అలవాటు పడి అమూల్యమైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు. మేకల నగేష్ మాట్లాడుతూ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఉన్నటువంటి అన్ని బెల్ట్ షాపులని పూర్తిగా నిషేధించాలని లేనిపక్షంలో కాలనీ మహిళలతో అనేకమై ఉద్యమిస్తామని హెచ్చరించారు. బాచుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ఎవరైనా గంజాయి డ్రగ్స్ మత్తు పానీయాలు సేవించి ప్రజలకు విఘాతం, గొడవలు సృష్టిస్తే ఎంతటి వారైనా చట్టపరమైన కఠినమైన చర్యలు తీసుకొని జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సేవలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు పట్లవత్ రవి నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు వినోద్ నాయక్, కుడుమగండ్ల అమృతయ్య, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగాధర్, అఖిల భారత వడ్డెర సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు కొంచెపురామా దేవి, లక్ష్మణ్, ఉమామహేశ్వర ఆలయ ప్రెసిడెంట్ పితాని శ్రీనివాస్, గేలావత్ రమేష్, నరేష్, మార్తమ్మ, బి లక్ష్మి, అశోక్, వెంకట కిషోర్, విద్యార్థిని విద్యార్థులు, కాలనీవాసులు, బంజారా నాయకులు మొదలగు వారు పాల్గొన్నారు.

## ‘సాలూరి’ పాటకు పట్టాభిషేకం!!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : వంశీ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో డా.సాలూరి రాజేశ్వరరావు 103వ జయంతి సభ త్యాగరాయగానసభలో జరిగింది.వీఆర్‌కే ఫణి నిర్వహణలో సినీసంగీత విభావరి జరిగింది. డా.సుహాసిని ఆనంద్(సంగీతం)కు ‘సాలూరి -వంశీ’ జాతీయ పురస్కారాన్ని ప్రదానం చేసారు.పాలగుమ్మి రాజగోపాల్ జ్యోతిప్రజ్వలన చేసారు. గాయనీ గాయకులు పాడిన పాటలు మధురంగా సాగాయి. వంశీ అధినేత డా.వంశీరామరాజు-డా.తెన్నేటిసుధ దంపతులు, సుంకరవల్లి శైలజ ఈ వేడుకను సమన్వయం చేసారు.

# ప్రజలందరి భాగస్వామ్యంతోనే చెరువులకు పునరుజ్జీవనం

- చెరువుల సంరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత
- సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతూ
- తమ్మిడి కుంట చెంత సంబరాలు
- మానవహారంగా నిలిచిన విద్యార్థులు,స్థానిక ప్రజలు,నాయకులు,కార్యకర్తలు







శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : ప్రజలందరి భాగస్వామ్యంతోనే చెరువులకు పునరుజ్జీవనం కల్పిస్తామని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు.మంగళవారం శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో చేపట్టిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, హైడ్రా ఆధ్వర్యంలో చెరువుల పునరుద్ధరణ పరిరక్షణ చేస్తున్న సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ మానవ హారం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, టిపిసిసి మీడియా,కమ్యూనికేషన్ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెరువుల పరిరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిదని అన్నారు.స్వచ్ఛంద, కార్పొరేట్ సంస్థలు, ప్రభుత్వ విభాగాలను భాగస్వామ్యం చేసి చెరువులను పునరుద్ధరించనున్నామన్నారు. పర్యావరణానికి చెరువులే ఆదరువు అని స్పష్టం చేశారు. పర్యావరణ పరిరక్షణకు చెరువు తల్లి లాంటిదని అభివర్ణించారు.చెరువుల సుందరికరణ తో స్వచ్ఛమైన వర్షపు జల సిరులను ఒడిసిపడుద్దా మని, చెరువుల జలకళ తో గ్రామీణ వాతావరణం నెలకొల్పడమే ధ్యేయంగా పని చేస్తానని,చెరువులను కాపాడితే అవి మనల్ని కాపాడతాయి ,జీవ వైవిధ్యం పెరుగుతుంది,పక్షులు వలసలు మొదలు అవుతాయి అని, చెరువుల సంరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని , చెరువులను దత్తత తీసుకుని అభివృద్ధి చేసే వారు కనబడే దేవుళ్ళతో సమానం అన్నారు.శేరిలింగంపల్లి నియోజకవర్గం లో గల అన్ని చెరువుల రూపురేఖలు మారునని దశ దిశ మారినది అని ఇక్కడి పరిసర ప్రాంత ప్రజలకు స్వచ్ఛమైన ఆహ్లాదకరమైన వాతావరణం అందించడమే తమ లక్ష్యమని తెలిపారు.తమ్మిడి కుంట చెరువు పునర్జీవనం తర్వాత సుజల జలంతో అపురూప దృశ్యకావ్యం ఆవిష్కృతమైంది అనడంలో ఎటువంటి సందేహం లేదని , చెరువు కట్ట చుట్టూ చెట్లు పెంచి చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీల అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు, విద్యార్థులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన చేనేత పథకాలను పునరుద్ధరించాలి

**సమస్యల సాధన కోసం ఈనెల 20 న చేనేత కమీషనర్ కార్యాలయం ముందు ధర్నా**
**చేనేత కార్మికులు అధిక సంఖ్యలో తరలి రావాలన్న**
**తెలంగాణ చేనేత సహకారం సంఘం రాష్ట్ర కార్యదర్శి ముషం నరహరి**



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃదేశంలో చేనేతపై ఆధారపడిన లక్షలాది కుటుంబాలు ఎన్నో ఏళ్లుగా ప్రాణాలు ఫణంగా పెట్టి సాదించిన పథకాలైన జాతీయ చేనేత బోర్డు, హ్యాండీక్రాఫ్ట్ బోర్డు, మహాత్మాగాంధీ బునకర్ భీమా యోజన, ఐసిఐసిఐ లంబార్డ్ హెల్త్ స్కీమ్, హౌస్ కామ్ వర్క్ షెడ్ పథకాలను బిజెపి ప్రభుత్వం రద్దు చేయడాన్ని తెలంగాణ చేనేత సంఘం రాష్ట్ర కార్యదర్శి ముషం నరహరి ఖండించారు. మంగళవారం జరిగిన చేనేత సమావేశంలో ఆయన మట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేనేత పరిశ్రమ ముడిసరుకులైన రంగులు, రసాయనాలతో పాటు చేనేత చీరలపై జియస్టి విధించి చేనేత పరిశ్రమను చావు దెబ్బ తీసిందని, కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన పథకాలను తిరిగి పునరుద్ధరించాలని, చేనత పరిశ్రమ ముడి సరుకులైన నూలు రంగులు రసాయనాలపై చేనేత వస్త్రాలపై జియస్టి పూర్తిగా రద్దు చేసి చేనేత కళను ప్రోత్సహించి చేనేత పరిశ్రమను ఆదుకొని చేనేత కార్మికులకు ఉపాధి కల్పించాలని, ముఖ్యమంత్రి హామీ మేరకు చేనేత కార్మికుల రుణమాఫి తక్షణం అమలు చేయాలన్నారు. జియో టాగ్ ఉన్నచేనేత కార్మికులందరికి ఎలాంటి షరతులు లేకుండా చేనేత భరోసా పథకం అమలు చేయాలన్నారు. డిమాండ్ల సాధన కోసం ఈనెల 20వ తేదీన నాంపల్లి లోని చేనేత కమీషనర్ కార్యాలయం ముందు జరుగబోయే ధర్నాను జయప్రదం చేయాలని ముషం నరహరి పిలుపునిచ్చారు.

## కొత్తగా బాక్స్ డ్రైనేజీల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయండి

**సమీక్ష సమావేశంలో అధికారులకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాలు**





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: సఫిల్ గూడ చెరువు నుండి సూర్య నగర్ కాలనీ వరకు ఉన్న పురాతన బాక్స్ డ్రైనేజీ శిథిలావస్థ చేరుకున్నదని, దీని స్థానంలో కొత్త బాక్స్ డ్రైనేజీ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, అధికారులకు సూచించారు. ఎమ్మెల్యే, తన క్యాంప్ కార్యాలయంలో జిహెచ్ఎంసి ఈఈ లక్ష్మణ్ , డీఈ లౌక్య, ఎస్ఎన్ డీపీ విభాగ అధికారులు ఈఈ మాధవి, డీఈ సందీప్ లతో సమీక్ష సమావేశం నిర్వహించా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడు తూ సఫిల్ గూడ చెరువు నుండి సూర్య నగర్ కాలనీ వరకు ఉన్న బాక్స్ డ్రైన్ శిథిలావస్థ చేరుకున్నదని తెలిపారు. ఇది 25 ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిందన్నారు. ఎప్పుడైనా ఏదైనా ప్రమాదం జరిగే అవకాశం ఉన్నందున , తక్షణమే సర్వే చేసి కొత్త బాక్స్ డ్రైనేజీ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయా లని ఆయన అధికారులను కోరారు. అదే విధంగా బండ చెరువు నుంచి వచ్చే ఓవర్ ఫ్లో ల వల్ల షిరిడి నగర్, ఎన్ ఎండీసీ కాలనీలతో పాటుగా, సమీప కాలనీల ప్రజలు వరద నీటి ముంపు సమస్యను ఎదుర్కొంటున్నారని ఈ సమస్య పరిష్కారం కొరకు కొత్త బాక్స్ డ్రైనేజీల నిర్మాణానికి ప్రతి పాదనలు సిద్ధం చేయాలని ఆయన, అధికారులను ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్పొరేట ర్, మాజీ కార్పొరేటర్ పాల్గొన్నారు.

## మార్కెట్ వాటాను పెంచుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్న కే2 జెనాక్స్

Kay2 XENOX
THE INTELLIGENT STEEL

ఖైరతాబాద్ మేజర్ న్యూస్: నిర్మాణ రంగంలో వేగంగా ఎదుగుతున్న టీఎంటీ ఇనుము తయారీ సంస్థ కే2 జెనాక్స్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో తన విస్తరణ కార్యక్రమాలకు వేగం పెంచింది. రెండు రాష్ట్రాల్లో నిర్మాణ పనులు, మౌలిక సదుపాయాల విస్తరణతో ఉక్కు ఉత్పత్తులపై పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని, సంస్థ వచ్చే ఏడాదిలో టీఎంటీ బార్ ఉత్పత్తి సామర్థ్యాన్ని 15 శాతం పెంచాలని నిర్ణయించింది. డీలర్లు, పంపిణీదారులతో నిర్వహిస్తున్న మేసన్ సమావేశాలు, నిర్మాణ సంస్థల సమావేశాలు ద్వారా కే2 జెనాక్స్ తన వ్యాపార నెట్‌వర్క్‌ను 12 శాతం మేర విస్తరించనుంది. కే2 జెనాక్స్ డైరెక్టర్ సునీల్ అగర్వాల్ మాట్లాడుతూ “ప్రస్తుత నిర్మాణ అవసరాలకు అనుగుణంగా రూపొందించిన ప్రీమియం టీఎంటీ ఇనుము మా కే2 జెనాక్స్. ఇప్పటికే దేశవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో బలమైన మార్కెట్‌ను ఏర్పరుచుకుంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వేగంగా జరుగుతున్న నిర్మాణాలు, పెరుగుతున్న అవకాశాలు మా విస్తరణకు అనుకూలంగా ఉన్నాయి. రెండు రాష్ట్రాల్లో కూడా అధిక నాణ్యత గల ఇనుముకు పెరుగుతున్న అవసరాన్ని తీర్చడానికి మేము సిద్ధంగా ఉన్నాం” అని తెలిపారు. కే2 జెనాక్స్ అనేది కే2 టీఎంటీ ఇనుము విభాగంలోని ప్రీమియం ఉత్పత్తి. కాంక్రీటుతో బిగుసుకునే శక్తిని పెంచే షడ్భుజాకార రిబ్ ఆకృతి ఈ బార్ల ప్రత్యేకత. భూకంప ప్రభావిత ప్రాంతాల్లో, భారీ నిర్మాణాల్లో ఉపయోగించడానికి అనువుగా ఉండే ప్రీమియం శ్రేణి టీఎంటీ బార్లను ఈ సంస్థ అందిస్తోంది. 720 డిగ్రీల షడ్భుజ ఆకృతి ఇనుము%-%కాంక్రీటు బంధాన్ని గణనీయంగా పెంచటంతో పాటు, అధిక ఒత్తిడిని తట్టుకునే నిర్మాణ నాణ్యతను ఇస్తుంది. తెలివైన ఉక్కు పేరుతో ప్రచారం పొందుతున్న కే2 జెనాక్స్ మెష్-గ్రిప్ లక్షణం ద్వారా 200 శాతం అధిక బంధ బలం లభిస్తుంది. ఉత్తమ భౌతిక, రసాయన లక్షణాలతో కూడిన ఈ టీఎంటీ బార్లు ఆధునిక నిర్మాణ అవసరాలకు పూర్తిగా సరిపోతాయి.ఉన్నత స్థాయి స్వచ్ఛత గల ఎఫ్ఇ 500 మరియు 500డి ప్రమాణాలతో తయారుచేయబడిన ఈ బార్లు నిర్మాణాలలో 20 శాతం వరకు ఇనుము ఆదా చేసే సామర్థ్యం కలిగివున్నాయి. బీఐఎస్ ప్రమాణాలకు అనుగుణంగా స్థిరమైన నాణ్యతతో అందుబాటులో ఉండటం కూడా ఈ ఉత్పత్తికి ప్రత్యేకత.

# సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి

**రికగ్నైజ్డ్ స్కూల్స్ యాజమాన్యాలకు మాజీ మంత్రి భరోసా**





అమీర్ పేట,మేజర్ న్యూస్:అధికారం శాశ్వతం కాదని..రికగ్నైజ్డ్ స్కూల్స్ యాజమాన్యాలకు తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని మాజీ మంత్రి,సనత్ నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.సనత్ నగర్ డివిజనులోని గ్రౌండ్ లో రికగ్నైజ్డ్ స్కూల్స్ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ మీట్ మంగళవారం నిర్వహించారు.ముఖ్య ఆహ్వానితులుగా హాజరైన ఎమ్మెల్యే స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. జీవితంలో గెలుపు ఓటములు సహజమని పేర్కొన్నారు.క్రీడల వల్ల శారీకంగా,మానసికంగా బలంగా ఉంటారని వివరించారు.అదే విధంగా నామ మాత్రమైన ఫీజులతో పేద,మధ్య తరగతి పిల్లలకు విద్యా బోధన చేస్తున్న రికగ్నైజ్డ్ స్కూల్స్ యాజమాన్యాలను అభినందించారు.క్రీడా పోటీలను నిర్వహిస్తూ వారిని అన్ని విధాలుగా ప్రోత్సహిస్తున్నందుకు ప్రశంసల వర్షం కురిపించారు.ఎటువంటి సహాయం అవసరమైనా తన మద్దతు ఉంటుందని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో సనత్ నగర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు కొలన్ బాల్ రెడ్డి,రికగ్నైజ్డ్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉమామహేశ్వర రావు, కార్యదర్శులు అగస్టీన్,సుధాకర్,ప్రశాంత్, దస్తగిరి,కుతుబుద్దీన్,బిఆర్ఎస్ నాయకులు, సురేశ్ గౌడ్,ఖలీల్,రాజేశ్ ముదిరాజ్, కొలన్ భూపాల్ రెడ్డి,శేఖర్,ఫాజిల్,నోమాన్,జమీర్ తదితరులున్నారు.

## పాఠశాలల నిర్వాహకులకు రక్షణ కల్పించాలి : ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ఎన్ రెడ్డి






జీడిమెట్ల మేజర్ న్యూస్ : సేవే పరమావధిగా నిర్వహిస్తున్న పాఠశాలలకు రక్షణ కరువైందని, ప్రైవేటు పాఠశాలల నిర్వహకులపై బెదిరింపులకు పాల్పడుతూ డబ్బులు డిమాండ్ చేస్తున్న వారి నుంచి పాఠశాలల నిర్వవాహకులకు రక్షణ కల్పించాలని తెలంగాణ ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల సంఘం (ట్రస్మా) రాష్ట్ర అధ్యక్షులు ఎస్ ఎన్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారంలోని విఐపి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన మేడ్చల్ జిల్లా నూతన కార్యవర్గ ఎన్నిక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవలి కాలంలో వరంగల్ జిల్లాలో పిడిఎస్యూ నాయకులు పాఠశాల యాజమాన్యంపై భౌతిక దాడులకు దిగడం దురదృష్టకరమన్నారు. ఇలాంటి సంఘటనలు రాష్ట్ర వ్యాప్తంగా తరుచుగా జరుగుతూనే ఉన్నాయని ఆందేళన వ్యక్తం చేశారు. కుల సంఘాలు, విద్యార్థి సంఘాలు, జేఏసీలు, రాజకీయ పార్టీల అనుబంద సంఘాలు అంటూ ఇలా నిత్యం ప్రతి పాఠశాల వద్ద డబ్బులు డిమాండ్ చేస్తూనే ఉన్నారని అన్నారు. ఇలాంటి వాటిపై ప్రభుత్వం దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ఎంతోమంది పేద విద్యార్థులకు బడ్జెట్ పాఠశాలలు విద్యాబుద్దులు నేర్పిస్తున్నాయని గుర్తు చేశారు. ట్రస్మా రాష్ట్ర కోశాధికారి శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు పాఠశాలల నిర్వహణ కోసం సంఘం తగిన సలహాలు సూచనలను అందిస్తుందని తెలిపారు. ఇఎస్ఐ, పిఎఫ్, ప్రొఫెషనల్ టాక్స్ తదితర అంశాలపై అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఆయా అంశాలపై రాష్ట్ర కమిటి ఇప్పటికే ఉన్నతాధికారులతో చర్చించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు రామేశ్వర్‌రెడ్డి, అధికార ప్రతినిధి రాంచందర్, సత్యారెడ్డి, జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, కోశాధికారి గిరిబాబులతో పాటు జిల్లాలోని వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు. ట్రస్మా మేడ్చల్ జిల్లా నూతన కమిటి తెలంగాణ ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల సంఘం (ట్రస్మా) జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా కె.శ్రీనివాస్ రెడ్డి, గడ్డమీది బాలరాజు, కె.ఆంజనేయులు, కె.శ్రీనివాస్‌లు, ఎస్.సోమశేఖర్, ధనలక్ష్మి, ఎస్.అశోక్‌రెడ్డి, మథ్యూ జోసఫ్, తాజోద్దీన్, స్వరూప్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బిర్రు ఆంజనేయులు, కార్యనిర్వహక కార్యదర్శులుగా సిహెచ్ నర్సింహులు, ఎస్.ఉపేందర్, సహాయ కార్యదర్శులుగా వీరన్న, జి.మన్‌మోహన్‌రావు, ఎం.సాయిగణేష్, జి.విజయ్ భాస్కర్‌రెడ్డి, టి.లిథియా, సి.శ్రీనివాస్ రెడ్డి, కెవిఎన్ రెడ్డి, ఈ.దశరథ్ గౌడ్, కో ఆప్షన్ సభ్యులుగా సిహెచ్ మహేందర్‌రెడ్డి, ఎస్.చంద్రశేఖర్, ఆనంద్, మల్లిఖార్జున్ రెడ్డి, జితేందర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, రాజిరెడ్డి, శ్రీనాథ్‌రావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# ఊపిరి ఆగకూడదంటే.. సిగరెట్లు ఆపాలి

- రాచకొండ పోలీస్ కమిషనర్ జి. సుధీర్ బాబు
- ఎప్పుడో పొగతాగినా, 60 ఏళ్ల తర్వాతే సీఓపీడీ
- కామినేని ఆస్పత్రిలో నిర్ధారణకు ప్రత్యేక ప్యాకేజి




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: క్రానిక్ అబ్స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ (సీఓపీడీ) అనేది ఎక్కువ కాలం పాటు పొగ తాగడం, లేదా పీల్చడం వల్ల ఊపిరితిత్తుల్లో వచ్చే తీవ్ర సమస్య. దీన్ని పూర్తిగా నయం చేయడం దాదాపు సాధ్యం కాదు. మధుమేహం, రక్తపోటు లాంటివి మన చేతుల్లో లేని, మనం నియంత్రించలేని వ్యాధులు. అదే సీఓపీడీ అయితే మనం సిగరెట్లు కాల్చకుండా ఉంటే చాలు.. మన దరి చేరదు. కాలుష్యం బారిన పడకుండా, పొగ తాగకుండా ఉంటే చాలావరకు పెద్దవయసులో ఈ వ్యాధి రాకుండా చూసుకోవచ్చు. అంటే మీ ఆరోగ్యం మీ చేతుల్లోనే ఉంది. దురలవాట్లకు దూరంగా ఉంటే ఇలాంటి సమస్యలు మీ దరిచేరకుండా ఉంటాయి. అందువల్ల ఊపిరి ఆగిపోకుండా ఉండాలంటే సిగరెట్లు కాల్చడం ఆపాల్సిందే" అని రాచకొండ పోలీస్ కమిషనర్ జి. సుధీర్ బాబు తెలిపారు. అంతర్జాతీయ సీఓపీడీ డే సందర్భంగా నగరంలోని ప్రధాన ఆస్పత్రులలో ఒకటైన ఎల్బీనగర్ కామినేని ఆస్పత్రిలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సీఓపీడీని వీలైనంత ముందుగా గుర్తిస్తే అప్పటివరకు ఊపిరితిత్తులకు అయిన నష్టాన్ని కొంతవరకైనా తగ్గించే అవకాశం ఉంటుంది. సాధారణంగా 60 ఏళ్ల తర్వాతే ఈ వ్యాధి లక్షణాలు బయటపడతాయి. అప్పుడు ఊపిరి అందడం కొంత తగ్గుతూ ఉంటుంది. ఎప్పుడో 20లలో చేసిన తప్పులకు 60లలో పడే శిక్ష ఇది. దీన్ని గుర్తించడానికి ఉన్న ఏకైక పరీక్ష.. పల్మనరీ ఫంక్షన్ టెస్ట్ (పీఎఫ్టీ). సాధారణంగా దీనికి రూ.3వేల వరకు ఖర్చవుతుంది. అయితే, సీఓపీడీ డే సందర్భంగా కామినేని హాస్పిటల్స్ వారు ఈ నెల 22వ తేదీ వరకు రూ.400కే ఈ పరీక్షను, పల్మనాలజిస్టు కన్సల్టెన్సీని అందిస్తున్నారు. పొగతాగే అలవాటు ఉన్నవారు, ఇప్పటికే ఇబ్బంది పడుతున్నవారు ఈ అవకాశాన్ని వినియోగించుకుని మీ ఆరోగ్యాన్ని సంరక్షించుకొండి." సీనియర్ కన్సల్టెంట్ పల్మనాలజిస్ట్ డాక్టర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, "రోజుకు 10 సిగరెట్ల చొప్పున 20 ఏళ్లు కాల్చినా, లేదా 20 సిగరెట్ల చొప్పున పదేళ్లు కాల్చినా సీఓపీడీ వచ్చే అవకాశం ఉంటుంది. ఇది సాధారణంగా 60 ఏళ్లు దాటిన తర్వాతే బయటపడే సమస్య. ఎప్పుడో సిగరెట్లు కాల్చి తర్వాత మానేశాం అనుకున్నా కూడా అప్పటికే ఈ నష్టం జరిగి ఉండొచ్చు. దాని లక్షణాలు మాత్రం 60 ఏళ్ల తర్వాత క్రమంగా మన రోగనిరోధక శక్తి తగ్గినప్పుడు బయటపడతాయి. సిగరెట్లు కాల్చడమే కాక.. పొయ్యి పొగ ఎక్కువగా పీలుస్తున్నా, తీవ్రమైన వాయుకాలుష్యానికి గురైనా కూడా ఈ ఇబ్బంది వచ్చే అవకాశం ఉంటుంది. అలాగని సిగరెట్లు కాల్చేవారందరికీ ఇది వస్తుందని చెప్పలేం. కేవలం 20% మందిలో మాత్రమే ఇది కనపడుతోంది. ఈ వ్యాధి ఉన్నవారు తప్పనిసరిగా న్యుమోనియా టీకా, ఇన్ఫ్లూయెంజా టీకాలు వేయించుకోవడం మంచిది. సీఓపీడీ వల్ల ఊపిరితిత్తుల్లోని శ్వాసనాళాలు బాగా సన్నబడిపోతాయి. అందువల్ల ఊపిరి అందడం కష్టమవుతుంది. ఆస్థమా ఉన్నవారికైతే దాన్ని పూర్తిగా నయం చేయగలం. కానీ సీఓపీడీని మాత్రం పూర్తిగా నయం చేయడం అసాధ్యం. పల్మనరీ ఫంక్షన్ టెస్ట్ అనే పరీక్ష ద్వారానే దీన్ని గుర్తించగలం. అందువల్ల పొగతాగే అలవాటు ఉన్నా, పొగ వచ్చే పొయ్యిలను ఎక్కువ కాలం ఉపయోగించినా, తరచుగా వాయుకాలుష్యానికి గురవుతున్నా ఈ పరీక్ష చేయించుకోవడం మంచిది. ఊపిరితిత్తులు మరింత పాడవ్వకముందే వాటిని కాపాడుకోవాలి" అని చెప్పారు. కార్యక్రమంలో ఇంకా డాక్టర్ సుధీర్ బాబు పద్దుల్, ప్రిన్సిపాల్ కామినేని అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్, రీసెర్చ్ సెంటర్, డాక్టర్ అంజయ్య కనుపోలి, మెడికల్ సూపరింటెండెంట్, సీనియర్ కన్సల్టెంట్ పల్మనాలజిస్ట్ డాక్టర్ శుభకర్ కంది, డాక్టర్ రవీంద్రనాథ్, కన్సల్టెంట్ పల్మనాలజిస్ట్ డాక్టర్ డి.ఎస్. సౌజన్య మరియు డాక్టర్ భరత్ జానపాటి తదితరులు పాల్గొని మాట్లాడారు.




## క్యాన్సర్‌పై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలి

సాయిబాబు చౌదరి






నిజాంపేట్ మేజర్ న్యూస్ : క్యాన్సర్‌పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని మందలపు సాయిబాబు చౌదరి అన్నారు మంగళవారం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెట్ ఇన్స్టిట్యూట్ వారి సౌజన్యంతో మందలపు సాయిబాబు చౌదరి ఆధ్వర్యంలో కెపిహెచ్బి కాలనీ సర్దార్ పటేల్ నగర్ సాయిబాబా చౌదరి ఆఫీస్ నందు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ స్క్రీనింగ్ శిబిరంలో గత రెండు రోజులుగా సుమారు 250 మందికి క్యాన్సర్ స్క్రీనింగ్ చేయడం జరిగిందన్నారు. క్యాన్సర్ పట్ల అవగాహన ప్రతి ఒక్కరికి ఉండాలని ఈ క్యాన్సర్ పరీక్ష భయంతో కాకుండా బాధ్యతతో ప్రతి ఒక్క వ్యక్తి చేయించుకోవాలని నిర్వాహకులు సాయిబాబు చౌదరి తెలియజేశారు. రాబోయే రోజుల్లో కూడా ఎక్కువగా క్యాన్సర్ అవగాహన క్యాంపులు నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బసవతారకం హాస్పిటల్ డాక్టర్స్ డా. ప్రవళిక, డా. జ్యోతి, డా. మన్విత, డా. అరవింద్, లక్ష్మణ్, లైన్స్ రేఖ, ప్రతిభ, సత్య, వర్ధిని, నవీన్ కాజా, దత్తు, త్రినాథ్, సురేష్, రత్నాకర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## రుచికరమైన ఆహారాన్ని అందించాలి : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : మంచి రుచికరమైన ఆహారాన్ని అందించి పలువురి మన్ననలు పొందాలని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ సూచించారు. మంగళవారం కూకట్ పల్లి అల్విన్ కాలనీ ఫేజ్ 1 చౌరస్తాలో ఈశ్వరి, భాస్కర్ ల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన విన్నీ భాయ్ కిచెన్ ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినూత్న రుచులను వినియోగదారులకు అందిస్తూ విన్నీ భాయ్ కిచెన్ దినదినాభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బూర్గుబావి హన్మంత్ రావు, నాయకులు జైహింద్, బాబు గౌడ్, మహేందర్, విఘ్నేష్, శంకర్, శేఖర్, అల్లావుద్దీన్, విద్యాసాగర్, పాస్టర్లు జెర్మియా, క్రిస్టోఫర్, రాంకోటి నాయక్, సుమిత్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఐ.ఎం.ఏ.హైదరాబాద్ ఏయిర్‌పోర్ట్ బ్రాంచ్ నూతన అధ్యక్షులు డా. ఎన్. రవికుమార్‌ను సత్కరించిన డా. కిషన్–డా.రవీందర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఐ.ఎం.ఏ.హైదరాబాద్ ఏయిర్‌పోర్ట్ బ్రాంచ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ నూతన అధ్యక్షులు డా. ఎన్.రవికుమార్‌ను,ఆయన నూతన కార్యవర్గం ప్రతినిధులందరిని ప్రత్యేకంగా డా. కిషన్,డా. రవీందర్‌లు ఘనంగా సత్కరించి శుభకాంక్షలు తెలియజేశారు.ఈ సమావేశంలో మాజీ అధ్యక్షులు డా. బాలరాజు,కార్యదర్శి డా. బద్రీనాథ్‌లుకూడ ప్రత్యేకంగా నూతన కార్యవర్గంకు శుభకాంక్షలు తెలియజేశారు.

# అపూర్వమైంది నవ్య నాటక సమితి సాంస్కృతిక రంగ కృషి

## తెలంగాణ రాష్ట్ర పూర్వ సలహాదారులు డాక్టర్ కెవి రమణాచారి




రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 18 : జాతీయ స్థాయిలో శాస్త్రీయ సంగీత నృత్య పోటీలను నిర్వహిస్తూ..యువ కళాకారులను ప్రోత్సహిస్తున్న నవ్య నాటక సమితి సాంస్కృతిక రంగ కృషి అపూర్వమైనదని తెలంగాణ రాష్ట్ర పూర్వ సలహాదారులు డాక్టర్ కె.వి. రమణాచారి అన్నారు. నవ్య నాటక సమితి రాష్ట్ర భాష సాంస్కృతిక శాఖ, తెలంగాణ సంగీత నాటక అకాడమీ సౌజన్యంతో సురవరం ప్రతాపరెడ్డి విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్న "50వ అఖిల భారత సంగీత నృత్య పోటీల" నాటకోత్సవాలకు రమణాచారి ముఖ్య అతిథిగా హాజరై నందూరి రామకృష్ణమాచార్య సాహిత్య పీఠం అధ్యక్షులు కె. సాగర రావు ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భ%శీ%గా ఆయన మాట్లాడుతూ .. నవ్య నాటక సమితి ప్రారంభకులు స్వర్గీయ వేమరాజు నరసింహారావు అందరికీ ఆదర్శప్రాయులన్నారు. అయన క్రమశిక్షణ, సమయపాలన, నిస్వార్థమైన సేవాగుణం వల్లనే 67 సంవత్సరాలుగా నవ్య నాటక సమితి వర్ధిల్లుతోందని పేర్కొన్నారు. నవంబర్ 15 నుంచీ హైదరాబాద్ నగరంలో తొమ్మిది రోజులపాటు జరుగుతున్న ఈ సంగీత నృత్యోత్సవాన్ని అపూర్వమైన "సాంస్కృతిక సమ్మేళనం" గా అభివర్ణించారు. 50వ అఖిల భారత సంగీత నృత్య పోటీల నిర్వాహక సంఘం సభ్యులను జి. వసుంధర, ఎస్. రామ్‌నాథ్, డాక్టర్ ఆచార్య ఫణీంద్ర లతో కలిసి సత్కరించారు.

# ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతాం : శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని, ప్రజల తమ దృష్టికి తీసుకువచ్చే ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ అన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణని నియోజకవర్గానికి చెందిన ప్రజలు, కాలనీ సభ్యులు, నాయకులు, అభిమానులు పలువురు కలిసి, తమ ప్రాంతంలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఆయన సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కె.పి వివేకానందల దృష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు.

### ఐ బొమ్మ టి.వి. అధినేత ఇమ్మంది రవిని అరెస్టు చేయడంలో కీలక పాత్రను పోషించిన నగర సైబర్ క్రైమ్‌కు అభినందించిన సి.పి. సజ్జనర్






సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఐ బొమ్మ టి.వి. అధినేత ఇమ్మంది రవిని అరెస్టు చేయడంలో కీలక పాత్రను పోషించిన నగర అదనపు క్రైమ్ సి.పి. శ్రీనివాస్,నగర సైబర్ క్రైమ్ డి.సి.పి. దారా కవిత,ఏ.సి.పి. శివమూర్తి,ఏ.సి.పి. జైపాల్ ,ఇన్‌స్పెక్టర్ మధుసూదన్,ఎస్. నరేష్,ఎస్.ఐ.మహిపాల్,సురేష్,వినయ్‌కుమార్,మన్మోహన్‌గౌడ్, ,హెడ్ కానిస్టేబుల్ వి.మహేశ్వర్‌రెడ్డిలు ఎంతో కీలక పాత్రను పోషించినందుకుగాను నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ ప్రత్యేకంగా వారిని ఘనంగా సత్కరించి అభినందించారు.

# ప్రభుత్వ సంస్థలు కీలక పాత్ర పోషించాలి : టీజీపీసీబీ సభ్య కార్యదర్శి రవి



సనత్ నగర్,మేజర్ న్యూస్:దేశవ్యాప్తంగా మాదక ద్రవ్యాల నిర్మూలనలో ప్రభుత్వ సంస్థలు కీలక పాత్ర పోషించాలని టీజీపీసీబీ సభ్య కార్యదర్శి రవి అన్నారు.సనత్ నగర్ లోని కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయంలో మాదక ద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా సామూహిక ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా సభ్య కార్యదర్శి మాట్లాడుతూ ఆర్థిక, సామాజిక పరిస్థితులు ఎలా ఉన్నా కూడా పిల్లలు, యువ మేధావులు మాదక ద్రవ్యాల బానిసత్వానికి గురవుతున్నారన్నారు.వాటి శాశ్వత హాని తెలియక భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్నారని చెప్పారు.తల్లిదండ్రులు తమ పిల్లలతో సమయాన్ని గడపడం ద్వారా వారికి మత్తు నుంచి విముక్తి కల్పించే అవకాశం ఏర్పడుతుందన్నారు.అదే సమయంలో అక్రమ మాదక ద్రవ్య తయారీని నియంత్రించడంలో టీజీపీసీబీకి కూడా పెద్ద బాధ్యత ఉందన్నారు.కొన్ని అనారోగ్యకరమైన పరిశ్రమలు సరైన అనుమతులు లేకుండా,పర్యావరణ అనుమతులు లేకుండా రసాయనాలతో పాటు ముడి పదార్థాలను తయారు చేస్తున్నాయన్నారు.పరోక్షంగా మాదక ద్రవ్య నెట్వర్క్ లకు తోడ్పడుతున్నాయని పేర్కొన్నారు.అలాంటి ఉల్లంఘనలను కఠినంగా, ఖచ్చితంగా ఎదుర్కోవడం సమాజాన్ని,ముఖ్యంగా యువతను, మాదక ద్రవ్యాల బారిన పడకుండా కాపాడటానికి అత్యవసరం అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో టీజీపీసీబీ సీనియర్ సోషల్ సైంటిస్ట్ డాక్టర్ డబ్బ్యుజి ప్రసన్న కుమార్,అధికారులు,ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో హ్యారీ పాటర్ మినిసో పాప్ అప్ స్టోర్



అమీర్ పేట,మేజర్ న్యూస్:ప్రముఖ అంతర్జాతీయ సంస్థ మినిసో ఇండియా హైదరాబాద్ నగరంలో హ్యారీ పాటర్ మినిసో పాప్ స్టోర్ ను ఆవిష్కరించింది.ఈ పాప్ అప్ స్టోర్ నవంబర్ 30 వరకు కొనసాగనున్నట్లు ప్రకటించింది.ఈ విషయమై నిర్వాహకులు మాట్లాడుతూ హ్యారీ పాటర్ చిత్రాల ఆధారంగా స్కిన్ కేర్, కాస్మిటిక్స్, హోం ఫర్నిషింగ్,డిజిటల్ యాక్సరీస్, స్టేషనరీ, బ్యాగులు అందించేందుకు ఇనార్బిట్ మాల్ లోని పాప్ అప్ స్పేస్ లో స్టోర్ ఏర్పాటు చేశామన్నారు.ప్రపంచవ్యాప్తంగా అభిమానులు కలిగిన హ్యారీ పాటర్ సిరీస్ కు అంకితంగా ప్రత్యేక థీమ్ తో రూపొందించిన ఈ స్టోర్ అందరినీ ఆకట్టుకుంటోందన్నారు.అధికారికంగా లైసెన్స్ పొందిన హ్యారీ పాటర్ మెర్చండైజ్ కొనుగోలు చేసే వీలును కల్పిస్తున్నాం అన్నారు.ఇక్కడి గ్రిఫిండార్ స్కార్ఫ్ లు, స్లైథరిన్ మగ్ లు,ఫ్లాష్ టాయ్స్,స్టేషనరీ,లైఫ్ స్టైల్ యాక్సరీస్,కలెక్టిబుల్స్ వంటి ఉత్పత్తులు చిన్నారులకు ఆసక్తికరంగా ఉంటాయని వెల్లడించారు.సందర్శకులు తమ పాప్ అప్ స్టోరుకు వచ్చి ప్రదర్శనను ఆస్వాదించాలని కోరారు.

### 35 ఏళ్ళ గుర్తు తెలియని వ్యక్తి శవాన్ని స్వాధీనం చేసుకున్న కుల్సుంపురా పోలీసులు



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్, మేజర్‌న్యూస్ః కుల్సుంపురా పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ 35 ఏళ్ళ గుర్తు తెలియని వ్యక్తి శవాన్ని కుల్సుంపురా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన ఎస్.ఐ. శ్వేత తెలిపిన వివరాల ప్రకారం..... ఈనెల 15వ తేదిన ఓ 35 ఏళ్ళ వయస్సుగల గురు తెలియని వ్యక్తి శవం జియాగూడ గోశాల వెనుకభాగంలోగల శివ్‌బాగ్ ప్రాంతంలో గుర్తు తెలియని శవం పడి ఉన్నట్లు డయల్ 100కు సమాచారం లభించడంతో,బి.సి.2 పి.సి.వి. అనిల్, హెచ్.సి. జి.ఎం. రాజులు కల్సి పెట్రోలింగ్‌లో ఉండగా,, స్థానికులు తగిన సమాచారం లభించడంతో, తాను వారితోకల్సి సంఘటన స్థలానికివెళ్ళి శవాన్ని పరిశీలించడం జరిగిందని ఎస్.ఐ. శ్వేత తెలిపారు. గుర్తు తెలియని మృతదేహానికి స్థానికుల సమక్షంలో శవ పంచమా నిర్వహించి,అనంతరం శవాన్ని స్వాధీనం చేసుకున్న శవాన్ని ఉస్మానియా మార్చ్యురీకి తరలించినట్లు ఎస్.ఐ. తెలిపారు. మృదుడు షర్టు ధరించకుండ పడి ఉన్నాడని,నల్ల రంగు ప్యాంటు ధరించినట్లు,గుర్తు తెలియని వ్యక్తికి సంబంధించిన వారు ఏవరైనా ఉంటే,నేరుగా తమ పోలీస్ స్టేషన్‌కువచ్చి తగిన సమాచారాన్ని అందించాలని ఫోన్ 87125498715,8712661282 అనే నెంబర్‌నుకూడ సంప్రదించాలని ఎస్.ఐ. శ్వేత తెలిపారు. కేసును నమోదు చేసుకుని పోలీసులు ధర్యాప్తు చేస్తున్నారు.

# పొగమంచుతో జాగ్రత్త



హయత్ నగర్, మేజర్ న్యూస్: శీతాకాలం తీవ్రత, ఉదయం మరియు రాత్రి వేళల్లో పొగమంచు పేరుకు పోవడం వల్ల రహదారులపై ముందు ఉన్న వాహనాలు కనిపించకపోవడం వలన ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉందని, ఈ సమయంలో ప్రమాదాలు జరగకుండా అన్ని వాహనదారులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు సూచించారు. మంగళవారం ఆయన రోడ్డు ప్రమాదాలు తగ్గించేందుకు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని చెప్పారు. ముఖ్యంగా వేగ నియంత్రణ, హెల్మెట్, సీటుబెల్ట్, మద్యం సేవించి డ్రైవింగ్ చేయవద్దన్నారు. ట్రాఫిక్ నియమాలు పాటించాలన్నారు. నిద్ర మత్తులో వాహనాలు నడపరాదని, డ్రైవరులు కంటి పరీక్ష చేయించుకోవడంతో పాటు పలు సూచనలు చేశారు.

# సిపిని కలిసిన కల్వకుర్తి ఎమ్మెల్యే



హయత్ నగర్, మేజర్ న్యూస్: కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మంగళవారం రాచకొండ సిపి సుధీర్ బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అబ్దుల్లాపూర్మెట్ పరిధిలోని బ్రిలియంట్ ఇంజనీరింగ్ కాలేజీలో ఇటీవల జరిగిన చోరీ కేసు ను చేదించినందుకు సిపి, పోలీసు అధికారులు, సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.